జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 337 విశాఖపట్నం | శుక్రవారం 04 ఆగష్టు 2023 | 8 పేజీలు | వెల : 5.00







# ఏపీని వెంటాడుతున్న విభజన వివాదాలు




అమరావతి, : రాష్ట్రాన్ని విభజన వివాదాలు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. తాజాగా కొత్త సమస్య ఒకటి తెరపైకి వచ్చింది. 1975 రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ శాఖలన్నీ ఉమ్మడి 25 జిల్లాలకూ సేవలు అందించాలని ఉంది. ఈ ఉత్తర్వుల్లోని క్లాజ్-1లో ఈ విషయం స్పష్టంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. దీనికి సంబంధించి అటు కార్యాలయాలు, ఇటు అనేక ప్రాజెక్టులను కూడా పేరు పేరునా ఉత్తర్వుల్లో ప్రస్తావించారు. అయితే రాష్ట్ర విభజన జరగడంతో రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించాల్సిఉందని, అలా జరగకపోవడంతో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఒక సర్క్యులర్ జారీ చేశారు. 1975 రాష్ట్రపతి ఉత్తర్వుల్లో ప్రస్తావించిన శాఖలు, పథకాలను సిఎస్ ప్రస్తావిస్తూ వాటి వివరాలను, తాజా పరిస్థితిని వివరించాలని అన్ని శాఖలను ఆదేశించారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఎసిబి, పౌరసరఫరాల శాఖలోని విజిలెన్స్ విభాగం, రైల్వే పోలీస్, ఫ్లయిరగ్ స్క్వాడ్స్, అసిస్టెంట్ ఎక్సయిజ్ సూపరింటెండెంట్ కార్యాలయాలు, భారీ, మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టుల ఇన్వెస్టిగేటింగ్ సర్కిల్స్, రిగ్స్ డివిజన్స్, వైల్డ్‌లైఫ్ మేనేజ్‌మెంట్ సర్కిల్స్ వంటివి ఉన్నాయి. ఇవికాక, మరో 51 విభాగాలు కూడా ఉన్నాయి. అలాగే మరికొన్ని శాఖలకు సంబంధించి పోస్టుల పైనా అప్పటి ఉత్తర్వుల్లో ప్రస్తావించడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే ఆయా శాఖలకు సంబంధించిన తాజా వివరాలను సమర్పించాలని ప్రధాన కార్యదర్శి కోరారు. ఈ వివరాలతోపాటు ఆయా శాఖలు, సంస్థలకు సరబంధించిన సిఫార్సులు, రిమార్కులను కూడా సమర్పించాలని స్పష్టం చేశారు. కాగా రాష్ట్రపతి ఉత్తర్వులపై అప్పట్లోనే సాధారణ పరిపాలన శాఖ కూడా రాష్ట్రంలో గెజిట్‌ను విడుదల చేసింది. దాని ప్రకారం ప్రస్తుతం ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 33 నీటిపారుదల పథకాలు కూడా ఉన్నాయి. వాటిల్లో ప్రధానంగా వంశధార, ధవళేశ్వరం, తుంగభద్ర, శ్రీశైలం, నాగార్జునసాగర్, నిజాంసాగర్, పోచంపాడు, కృష్ణా గోదావరి డెల్టా, సోమశిల, జూరాల, తెలుగు గంగ, విశాఖపట్నం వాటర్ స్లప అభివృద్ధి పథకం వంటివి ఉన్నాయి. ఇదే సమయంలో ఇప్పుడు దాదాపు ఐదు రాష్ట్రాల మధ్య వివాదంగా ఉన్న పోలవరం ప్రాజెక్టును కూడా ఆ ఉత్తర్వుల్లో పేర్కొనడం విశేషం. వీటన్నింటిని క్రోడీకరించిన తరువాత సవరణ ఉత్తర్వుల కోసం కేంద్రాన్ని కోరే అవకాశం ఉందని సమాచారం

# 3,295 పోస్టుల భర్తీకి..

## జగన్ గ్రీన్ సిగ్నల్



అమరావతి: రాష్ట్రంలోని యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో పోస్టుల భర్తీకి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మొత్తం 3,295 పోస్టుల భర్తీకి సీఎం జగన్ ఆమోదం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్సిటీల్లో రెగ్యులర్ సిబ్బంది నిమామకానికి ఆమోద ముద్ర వేశారు. ఏపీపీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ నియామక ప్రక్రియను నవంబర్ 15 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియలో భర్తీ చేసే పోస్టుల్లో యూనివర్సిటీల్లో 2,635 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లతో పాటు ట్రిపుల్ ఐటీల్లో 660 పోస్టులు ఉన్నాయి. రాజీవ్ ట్రిపుల్ ఐటీల్లో 660 పోస్టులను భర్తీ చేసేందుకు సీఎం జగన్ అనుమతించారు. వీటిలో లెక్చరర్లు, ప్రొఫెసర్ల పోస్టులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లో ఉన్న ఖాళీలన్నీ భర్తీ చేయాలని సీఎం సూచించారు. ఇప్పటికే కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్న వారికి ఏడాదికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కులు ఇంటర్వ్యూలో వెయిటేజ్ ఇవ్వాలని నిర్ణయించారు. యూనివర్సిటీల్లో క్వాలిటీ ఎడ్యుకేషన్ ఉండాలంటే పూర్తిస్థాయిలో ఖాళీలన్నీ భర్తీ చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.



## మూడో విడత పవన్ వారాహి యాత్ర విశాఖ నుంచి ప్రారంభం..

మంగళగిరి :జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మూడో విడత వారాహి విజయ యాత్ర విశాఖపట్నం నగరం నుంచి మొదలవుతుంది. ఈ యాత్ర విజయవంతం చేయడానికి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నాయకులతో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల గురువారం ఉదయం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నాదెండ్ల మాట్లాడుతూ "ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రెండు విడతల్లో నిర్వహించిన వారాహి విజయ యాత్ర విజయవంతంగా సాగింది. అంతకు మించిన స్థాయిలో విశాఖ నగరంలో చేసే యాత్ర ఉండాలి. నాయకులు, వీర మహిళలు, జన సైనికులు అంతా సమష్టిగా పని చేసి వారాహి యాత్ర ఉద్దేశాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లాలి. యాత్రలో భాగంగా జనవాణి కార్యక్రమం విశాఖలో ఉంటుంది. అదే విధంగా క్షేత్ర స్థాయి పరిశీలనలు చేపట్టి, సంబంధిత ప్రజలతో పవన్ కళ్యాణ్ సమావేశమై సమస్యలను తెలుసుకుంటారు" అన్నారు.

## ఆర్ 5 జోన్ లో ఇళ్ల నిర్మాణాలపై

# హైకోర్టు స్టే






అమరావతి: జగన్ సర్కార్ కు ఎపి హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది.. అమరావతిలోని ఆర్ 5 జోన్ లో ఇళ్ల నిర్మాణాలకు హైకోర్టు నో చెప్పింది.. వెంటనే అక్కడ నిర్మాణాలను నిలిపివేయాలంటూ త్రిసభ్య ధర్మాసనం నేడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.. ఈ జోన్ లో ఇళ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి జగన్ పదిరోజుల క్రితం భూమి పూజ చేశారు..తాజా హైకోర్టు తీర్పుతో అక్కడ నిర్మాణ పనులు నిలిచిపోనున్నాయి.కాగా, రాజధానేతర ప్రాంత వాసులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అమరావతిలో ఆర్-5 జోన్ ఏర్పాటు, 1402 ఎకరాలను గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్లకు బదిలీ చేస్తూ ఇచ్చిన జీవోలు, ఇళ్ల నిర్మాణ ప్రక్రియను సవాలు చేస్తూ రాజధాని ప్రాంత గ్రామాల రైతు సంక్షేమ సంఘాలు, రాయపూడి దళిత బహుజన సంక్షేమ ఐకాస హైకోర్టులో వ్యాజ్యాలు వేసిన విషయం తెలిసిందే. వీటిపై విచారణ చేపట్టిన జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హారిలతో కూడిన ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది.

# వివాదాస్పద ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం




ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీపై నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వివాదాస్పద బిల్లు 'ఢిల్లీ కేంద్ర రాజధాని ప్రాంత ప్రభుత్వం (సవరణ) బిల్లు-2023'కు లోక్‌సభ గురువారం ఆమోదం తెలిపింది. ఈ విషయమై జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానే కేంద్ర ప్రభుత్వం బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో గ్రూపు-ఏ ఆఫీసర్ల బదిలీలు, నియామకాల అధికారంపై కేంద్ర ప్రభుత్వం గత మే 19న ఆర్డినెన్స్ జారీ చేసింది. శాంతిభద్రతలు, పోలీసుల, భూ వ్యవహారాలు మినహా అన్ని అంశాల్లో తుది అధికారం ఎన్నికైన ఢిల్లీ ప్రభుత్వానిదే అని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్.. దాని స్థానే బిల్లు తీసుకొచ్చింది. లోక్‌సభలో జరిగిన చర్చకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానమిస్తూ.. 'ఢిల్లీ పరిధిలో అధికారులపై నియంత్రణాధికారం కేంద్ర ప్రభుత్వానిదే. సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్నది. 1993 నుంచి 2015 వరకూ ఏ ముఖ్యమంత్రి పోరుబాట పట్టలేదు. ప్రజలకు సేవ చేయడానికే ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయని, అందువల్లే ఎటువంటి పోరాటాలు జరుగలేదు. ప్రజలకు సేవ చేయాలంటే పోరాడాల్సిన అవసరం లేదు. కానీ, వారికి అధికారం కావాలంటే మాత్రం వారు పోరాడొచ్చు' అని వ్యాఖ్యానించారు.

# జగన్‌కు చంద్రబాబు సెల్ఫీ ఛాలెంజ్..

పెనుకొండ, శ్రీ సత్యసాయి జిల్లా: పెనుకొండ కియా ప్లాంట్ వద్ద టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ సీఎం జగన్‌పై విమర్శలు గుప్పించారు. "నేను కియా తీసుకొచ్చాను. నీవు మాఫియా తీసుకొచ్చావు." అంటూ జగన్మోహన్ రెడ్డికి చంద్రబాబు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. "భావితరాలకు ఏం కావాలో ఆలోచించేది నా విధానం. విధ్వంసం చేయడం జగన్ విధానం. ఎవరైనా కియా మోటార్స్ వస్తుందనుకున్నారా... కలలో కూడా ఊహించలేదు. 10 లక్షల కార్లు ఉత్పత్తి చేసి సెలెబ్రేట్ చేసుకున్నారు. బాలయ్య సాంగ్ పెట్టి డాన్స్ చేశారు. కియా ప్లాంట్ వల్ల 13000 మంది డైరెక్ట్ గా 50,000 మంది ఇన్‌డైరెక్టుగా ఉద్యోగాలు వచ్చాయి. ఐదు సంవత్సరాలు అయింది వైసీపీ అధికారంలోకి వచ్చి... ఒక రోడ్డు వేశారా.. ఒక ప్రాజెక్టు కట్టారా ఒక ఇండస్ట్రీ వచ్చిందా... చాలా పరిశ్రమలు ఇక్కడి నుంచి పోయాయి. జాకీ పరిశ్రమ పారిపోయింది. ఒకాయన ది గ్రేట్ ఎంపీ ఉన్నాడు. ఆయనను చూస్తే నాకే భయమేస్తుంది. ఎప్పుడు బట్టలు విప్పి రోడ్డు మీదికి వస్తాడు నాకే తెలియదు. బట్టలు విప్పేసి సరసాలు ఆడతారు. ఫోన్లో మాట్లాడుతారు. అలాంటి వెధవలంతా ఎంపీలు అయ్యారు. కియా పరిశ్రమ వద్దకు వచ్చి తుపాకీ చూపించి బెదిరింపులకు గురిచేస్తారు. మీ కథ తెలుస్తానని బెదిరిస్తారు. ఏం తెలుస్తావయ్యా... వీడియోలు చూపించావు కానీ మీరందరూ



అనుకుంటే బట్టలు విప్పి శాశ్వతంగా పంపిస్తాం. ప్రజలకు ఆశక్తి ఉంది తమాషా అనుకోవద్దు." అని చంద్రబాబు హెచ్చరించారు.

# పర్యావరణమే కాదు మెదళ్లు కూడా నాశనం అవుతున్నాయ్..

### "మేల్కొండి" పుస్తకావిష్కరణ సభలో వక్తలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: నీరు, గాలి, ఆహారం మాత్రమే కాకుండా మానవ మెదళ్లు కూడా కలుషితం అవుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ తక్షణమే మేల్కొని పరిరక్షణకు కృషి చేయాల్సి ఉందని వక్తలు సూచించారు. పర్యావరణ పరిరక్షణ కృషిలో భాగంగా సీనియర్ జర్నలిస్ట్ టి వి సుబ్బయ్య రచించిన "మేల్కొండి" పుస్తకావిష్కరణ సభ గురువారం నాడు స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగింది. లయన్స్ జిల్లా ఉపాధ్యక్షులు వి వి పి ఎస్ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. సమాజంలో పర్యావరణ పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ లు చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. విశాలాంధ్ర సహ సంపాదకులు (ఎక్జిక్యూటివ్ ఎడిటర్) కూన అజయ్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఒకప్పుడు గ్లోబల్ వార్మింగ్ అనే వాళ్ళం కాని నేడు గ్లోబల్ బోయిలింగ్ అనవలసి వస్తుందని ఇటీవల కాలంలో వాతావరణ మార్పులు కారణంగా ఎన్నో శతాబ్దాల తర్వాత అత్యధిక ఎండల్ని చూశాం అని ఇదే గనుక కొనసాగితే రాబోయే తరానికి ఆహార కొరత ఏర్పడ బోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రచయిత టివి సుబ్బయ్య మాట్లాడుతూ 1972 నుండి దాదాపుగా ప్రతిఏటా ప్రపంచ దేశాలు అన్నీ సమావేశం అయి గ్లోబల్ వార్నింగ్ కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారు తప్ప సమస్య మాత్రం అలాగే ఉందని అవేదన వ్యక్తం చేశారు. నాగార్జున విశ్వవిద్యాలయ ఆచార్యులు రెహమాన్ సమీక్ష చేశారు. మొదటి రెండవ ప్రపంచ యుద్దాలు గురుంచి పాఠ్య పుస్తకాల్లో చదివాం అని మూడవ ప్రపంచ యుద్ధం రాకుండా దాని గురించి కూడా పాఠ్య పుస్తకాల్లో లేకుండా ఉండేందుకు విద్యార్థులు యువత ప్రతిన బూనాలని అన్నారు. జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి కొండా రాజేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, సీనియర్ జర్నలిస్ట్ ఎస్ కే బాబు, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మంచి సాహిత్యం ఆంగ్లంలో అనువాదం జరగాలి అని రాష్ట్రంలోని అన్ని గ్రంధాలయాల్లో ఇవి ఉండాలి అని అన్నారు. కార్యక్రమంలో భాగంగా రచయిత సుబ్బయ్యను అభ్యుదయ రచయితల సంఘం నాయకులు పరుచూరి అజయ్ కుమార్, మోతుకూరి అరుణకుమార్, మోదుమూడి మురళి లు సత్కరించారు. కార్యక్రమంలో తొలుత వక్తల్ని సీనియర్ జర్నలిస్టు జీ. రామారావు వేదిక పైకి పరిచయం చేయగా ప్రెస్ క్లబ్ కార్యదర్శి వసంత్ కుమార్ వందన సమర్పణ చేశారు. సీనియర్ జర్నలిస్టులు బండారు రాధాకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

## వారాహి యాత్ర సన్నాహక సమావేశంలో చాగంటి



నరసాపురం, ఆగస్టు 3 (ప్రజాపాలన ప్రతినిధి) :జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన మంగళగిరి కార్యాలయంలో జరిగిన వారాహి మూడో విడుతకు సంబంధించిన సన్నాహక సమావేశంలో నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు, వారాహి యాత్ర కోర్ కమిటీ సభ్యుడు చాగంటి మురళీ కృష్ణ (చిన్నా) పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం నుండి ప్రారంభం కానున్న మూడో విడత వారాహి యాత్ర ఏర్పాట్ల పర్యవేక్షణపై వారు చర్చించినట్లు మురళీకృష్ణ తెలిపారు.

## మణిపూర్ ఘటనకు వ్యతిరేకంగా నినాదాలు



నూజివీడు, ఆగష్టు 03, ప్రజాపాలన ప్రతినిధి: మణిపూర్ లో మహిళలు, క్రైస్తవులు, మందిరాలపై జరుగుతున్న హింసాత్మకమైన దాడులకు నిరసనగా ముసునూరు మండల కేంద్రంలో మండల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం క్రైస్తవ సంఘాలు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల మేజిస్ట్రేట్, ఎన్ఐ కార్యాలయాలల్లో మెమోరాండాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ముసునూరు మండల పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు టి రుబెన్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు, ప్రార్థనా మందిరాలను ధ్వంసం చేయడం, తగలబెట్టడం హేయమైన చర్యలుగా పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు ఆగాలని, అక్కడి పాలకుల ఉదాసీన ధోరణి కారణంగా ఇన్ని దారుణాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరిచి క్రైస్తవులపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. క్రైస్తవుల పరిరక్షణ కోసం ప్రత్యేకమైన చట్టాలు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలోని ప్రధాన రహదారులపై ర్యాలీ నిర్వహించి, మణిపూర్ ఘటనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముసునూరు మండల పాస్టర్ అసోసియేషన్ సెక్రటరీ పి యేసురత్నం, ఉపాధ్యక్షులు కే యిర్మియా, కార్యదర్శి జగన్ మోహన్, ముసునూరు రక్షణ సైన్య పాస్టర్ శామ్యూల్ రాజ్, వివిధ సంఘాల కాపరులు, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనతో దిగజారిన దేశం వృద్ధి రేటు

### రచయితలు,కళాకారుల సభలో వక్తలు

విజయవాడ :మణిపూర్ రాష్ట్రంలోనే కాకుండా నేడు హర్యానాలో దేశ వ్యాపితంగా జరుగుతున్న మారణ కాండ హింస వల్ల మత విద్వేషాలు వల్ల దేశ ఆర్థిక వృద్ధిరేటు దిగజారి పోగా అంబానీ అదాని వంటి వారి ఆర్థిక వృద్ధి రేటు మాత్రం పెరిగిందని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో సాగుతున్న మారణకాండ ను నిరసిస్తూ లౌకిక రాజ్యాంగ హక్కుల్ని పరిరక్షించాలని ఆకాంక్షిస్తూ అరసం, ఏపి ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక హనుమాన్ పేట లోని భవన నిర్మాణ కార్మిక భవనం నందు జరిగింది. ముఖ్య వక్తగా పాల్గొన్న పెనుగొండ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రం యావత్తు దేశానికే మణీ హారం వంటిదని అన్నారు. అక్కడి ఆదివాసీలు మద్య విద్వేషాలు రెచ్చగొట్టి హత్యలు ఆస్తులు ధ్వంసం చేస్తూ ఉన్నారని అక్కడి చారిత్రక సంపద దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రచయితలు కళాకారులకు అవినాభావ సంబంధం ఉందని అన్నారు. ఆ రాష్ట్రంలో చట్ట సభల్లో గతంలో వామపక్ష పార్టీల ప్రాతినిధ్యం ఉందని గుర్తు చేశారు. మేధావులు మౌనంగా ఉండకూడదని అన్నారు.

## శ్రీసుబ్రమణ్యస్వామి విగ్రహ నిర్మాణానికి రూ.51116/- విరాళం అందించిన బొల్లినేని వాణి యుగంధర్ చౌదరి దంపతులు



తిరుపతి జిల్లా, పాకాల మండలం, (ప్రజాపాలన న్యూస్): పాకాల మండలం, ఊట్లవారిపల్లి సమీపాన ఉన్న ఆనందగిరిపై వెలిసిన శ్రీవల్లి దేవసేన సుబ్రమణ్యస్వామి ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డికి శ్రీసుబ్రమణ్యస్వామి విగ్రహ నిర్మాణానికి యాభై ఒక్క వేల నూట పదహారు రూపాయలు విరాళంగా బొల్లినేని యుగంధర్ చౌదరి,వాణి దంపతులు గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి మాట్లాడుతూ శ్రీసుబ్రమణ్యస్వామి విగ్రహ నిర్మాణానికి పాకాల పంచాయతీ శివశక్తినగర్ కు చెందిన బొల్లినేని యుగంధర్ చౌదరి,వాణి దంపతులు యాభై ఒక్క వేల నూట పదహారు రూపాయలు విరాళంగా అందించినారు అని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో యాభై నాలుగు అడుగుల శ్రీసుబ్రహ్మణ్య స్వామి విగ్రహ నిర్మాణం పనులు చేపట్టడం జరుగుచున్నవని, ఇప్పటివరకు తొంభై శాతం పనులు పూర్తయ్యాయని,మిగతా పనులు పూర్తి చేయడానికి దాతలు ఒక అడుగు నిర్మాణానికి యాభైఒక్క వేల నూట పదహారు రూపాయలు ఇచ్చిన దాతల పేర్లను శిలాఫలకంపై లిఖించడం జరుగుతుందని తెలిపారు. త్వరగా దాతలు ముందుకు వచ్చి తమ విరాళాలను అందజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేశవులు రెడ్డి,మధుసూదన్ రెడ్డి,ఈ.ఓ మునిశేఖర్ రెడ్డి,అర్చకులు కృష్ణమూర్తి శర్మ,జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్,సిబ్బంది మణి,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో నాణ్యతతో కూడిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి





బుచ్చి టౌన్ : ప్రజాపాలన ప్రతినిధి: జగనన్న గృహ నిర్మాణాల్లో వేగం పెంచాలని అధికారులకు గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఏ.నాగరాజు సూచించారు. బుధవారం ఆయన డిఇ పెంచలయ్యతో కలిసి కలిసి బుచ్చిరెడ్డిపాళెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు అనే కార్యక్రమం గూడు లేని ప్రజలకు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం అన్నారు. ప్రతి పేద ప్రజలు స్వంతింటి యజమానులు కావాలనే బృహత్తర లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇప్పటి వరకు లేఅవుట్‌లో ఇంటి నిర్మాణ పనిని మొదలు పెట్టని వారు తమ తమ గృహ నిర్మాణాల పనులను ప్రారంభించాలని నాగరాజు సూచించారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుక, నీరు తదితర మౌళిక సదుపాయాలను ప్రభుత్వం సబ్సిడీ ధరలపై సరఫరా చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు గృహ నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులు ప్రభుత్వ సహాయ సహకారాలు అందుకుని ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని పిడి తెలిపారు. లబ్ధిదారులు గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిలో సారించి వేగం పెంచాలని అయన సూచించారు. మరో రెండు నెలల్లో వర్షాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పుడు ఇళ్ల నిర్మాణం విషయంలో గేర్ మార్చాల్సిన సమయం వచ్చిందని అయన తెలిపారు. ఈ నేపథ్యంలో నిర్మాణ పనుల్లో వేగం పెరగాలని ఏ.నాగరాజు సూచించారు. అలాగే గృహ నిర్మాణంలో నాణ్యత బాగుండాలన్నారు. క్యూరింగ్, సిమెంట్ రాళ్లు , సిమెంట్ ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పిడి తెలిపారు. సొంతంగా ఇళ్లు కట్టుకునే వారికి నిర్మాణంలో మంచి సలహాలు ఇవ్వడమే కాకుండా నిర్మాణపు పనులను ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు గృహ నిర్మాణ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అంతేకాకుండా ఇంటి నిర్మాణ ఖర్చులను తగ్గించేలా అన్ని రకాల విధానాలను అవలంభించాలని ఏ.నాగరాజు తెలిపారు.

## ఈతకోట గ్రామ ఇంచార్జి కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన బి.వి.వి.యస్. ఎన్. మూర్తి



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: :రావులపాలెం,ఇంచార్జ్ కార్యదర్శిగా మూర్తి నియామకంమండలం పరిధిలోనిఈతకోట గ్రామ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా. బి.వి.వి.యస్. ఎన్. మూర్తిని నియమించినట్లు రావులపాలెం ఎంపీడీఓ జీ రాజేంద్రప్రసాద్ తెలిపారు ఇక్కడ కార్యదర్శిగా విధులు నిర్వహించిన మహ్మద్ అన్వర్ గోపాలపురం పంచాయతీ కార్యదర్శిగా వెళ్లడంతో ఆయన స్థానంలో మూర్తి గురువారం నాడు ఈతకోట గ్రామ పంచాయతీ ఇంచార్జిగా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు అనంతరం ఆయనకు పలువురు గ్రామ పెద్దలు. పాలక వర్గ సభ్యులు. సచివాలయ ఉద్యోగులు. వాలంటిరీలు. పంచాయతీ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేసి పూల దండను వేసి దుసాల్వాతో అభినందించారు ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన మూర్తి మాట్లాడుతూ ఉన్నత అధికారుల సహాయ సహకారాలతో గ్రామంలో సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని గ్రామ అభివృద్ధికి నిత్యం పాటుపడతానన్నారు ఈకార్యక్రమంలో నిమ్మకాయల సాయిరామ్. యర్రంశెట్టి నాగేశ్వరరావు(బుజ్జి). కోయిల కృష్ణ. యర్రంశెట్టి కాళీకృష్ణ. మట్టా సత్తిబాబు. నాగిరెడ్డి దుర్గారావు. కొండేటి సత్యనారాయణ. కొప్పినీడి రాము. గుబ్బల శ్రీను. తదితరులు పాల్గొన్నారు

# అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డి.సి.పి.విశాల్ గున్ని



విజయవాడ :పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డ్స్ లను పరిశీలించి ఎస్.హెచ్.ఓ.లకు తగు సూచనలు అందించాలని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు ఈ రోజు ది.03.08.2023వ తేదీన డి.సి.పి. విశాల్ గున్ని ఐ.పి. ఎస్. సెంట్రల్ డివిజన్ పరిదిలోని అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. డి.సి.పి. విశాల్ గున్ని ఐ.పి.ఎస్. అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, FIR ఇండెక్స్, వివిధ క్రైమ్ రికార్డ్స్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ లో సీజ్ చేయబడిన వాహనాలను, లాకప్ గదులను మరియు కంప్యూటర్ గదులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు మరియు సలహాలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డి.సి.పి. విశాల్ గున్ని ఐ.పి.ఎస్. అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడుతూ ..... స్టేషన్ ల పరిది లో పెండింగ్ కేసులను తగ్గించాలి అని, బీట్స్ బాగా పెంచి స్టేషన్ పరిధిలో జరిగే నేరాలపై దృష్టి సారించాలని, అక్రమ రవాణా మరియు అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించి నిఘా పెంచి వాటి పై పూర్తిస్థాయి నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి యొక్క సమస్యలను చట్ట ప్రకారంగా పరిష్కరించాలని, స్పందన పిర్యా దుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని తెలియజేశారు. నిర్మానుష ప్రదేశాలు మరియు పరిసర ప్రాంతాలలో తిరుగు అనుమానస్పద వ్యక్తులపై, గంజాయి విక్రయ మరియు సేవించు వ్యక్తులపైన అదేవిధంగా చెడునడత కలిగిన వ్యక్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చెయ్యాలని, నగరంలో గంజాయి అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘాతో అత్యధిక కేసులు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని, ఇంకా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి ఎక్కడా గంజాయి ఇతర మత్తు పదార్థాల లేకుండా కట్టడి చేయాలని, ఎన్.టి.ఆర్ జిల్లా నగరాన్ని గంజాయి రహిత నగరంగా చేయాలని పలు సూచనలు మరియు సలహాలు అందించారు. అనంతరం అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వాంబే కాలనీ, లూనా సెంటర్, రాజరాజేశ్వరి పేట శివారు ప్రాంతాలను స్వయంగా పరిశీలించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు, ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగితే వెంటనే సమాచారం అందించాలని అలా ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా వుంచడం జరుగుతుందని చెప్పారు. అనంతరం అధికారులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి.సి.పి.విశాల్ గున్ని ఐ.పి.ఎస్. నార్త్ డివిజన్ ఏ.సి.పి రవికాంత్ ఇన్స్పెక్టర్ గురుప్రకాష్ ఎస్.ఐ.లు మరియు సిబ్బంది పాల్గొన్నారు



తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం మద్దూరులంక గ్రామం. వరదముంపు బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న హెూం మినిస్టర్ డా. తానేటి వనిత .

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి జోగి రమేష్



కృత్తివెన్ను : ఆగస్ట్ 03, ప్రజాపాలన :అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిత్యం కృషి చేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. గురువారం ఆయన కృత్తివెన్ను మండలం గరిశపూడి గ్రామ సచివాలయ పరిధిలోని చిన చందాల, పెద చందాల, దోమలగొంది గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు వివరించి చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుల మత ప్రాంత పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్నారన్నారు. తల్లులకు అమ్మఒడి నుంచి అవ్వాతాతలకు పింఛను వరకు లబ్ధిదారులకు పథకాలను చేరవేసే క్రమంలో దళారులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే చేరుతున్నాయని, దీనివల్ల అవినీతికి తావే లేదని పునరుద్ఘాటించారు. అర్హులైయుండి వివిధ కారణాలతో సంక్షేమ పథకాలకు దూరమైన వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను తక్షణమే మంజూరు చేసి వారికి సంక్షేమ పథకాలను వర్తింప చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అందరి అవసరాలను తీరుస్తూ అండగా ఉంటున్న మన ముఖ్యమంత్రికి మీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అంతర్గత రహదారులు, డ్రైనేజీలు నిర్మించాలని కోరగా తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

**కాబోయే తల్లుల ఆరోగ్యం ఎంతో ముఖ్యం:**

గర్భవతులు, బాలింతల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని భావించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి టేక్ హెూమ్ రేషన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. తల్లులు బాగుంటేనే పుట్టబోయే పిల్లలు పుష్టిగా, ఆరోగ్యంగా ఉంటారని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నేరుగా ఇంటి వద్దకే అన్ని రకాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గురువారం గరిశపూడి గ్రామ సచివాలయ పరిధిలోని చిన చందాల, పెద చందాల, దోమలగొంది గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తూ స్థానికంగా ఉన్న ఆయా గ్రామాల అంగన్వాడి కేంద్రాల వద్ద గర్భిణీ స్త్రీలు, బాలింతలకు 11 రకాల ఆహార పదార్థాలతో కూడిన సంపూర్ణ పోషకాహార కిట్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండల జెడ్పీటీసీ మైలా రత్న కుమారి, బంటుమిల్లి మార్కెట్ యార్డు చైర్మన్ కొల్లాటి బాలగంగాధరరావు, కృత్తివెన్ను ఎంపిడిఓ జీ.పిచ్చిబాబు, కృత్తివెన్ను తాసిల్దారు రామకోటేశ్వరరావు, గరిశపూడి గ్రామ సర్పంచ్ నాగిడి నాగార్జున, పార్టీ మండల కన్వీనర్ రాజబాబు వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పరుగులు పెడుతున్న నగరాభివృద్ధి

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు నగర మేయర్ తో కలిసి రూ. 80 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : అభివృద్ధే ధ్యేయంగా, సంక్షేమ పథకాలు ప్రజల హక్కుగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 63, 64 డివిజన్ల పరిధిలో రూ. 80 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైసీపీ కార్పొరేటర్లు మోదుగుల తిరుపతమ్మ, యరగొర్ల తిరుపతమ్మతో కలిసి గురువారం ఆయన భూమిపూజ నిర్వహించారు. విజయవాడ నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారని.. అందుకే గతంలో ఎన్నడూ లేని విధంగా నగరం అన్నివిధాలా అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తోందని మల్లాది విష్ణు అన్నారు. తమ పాలక వచ్చాక నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పనులు జరిగేవి కావని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక ప్రజాప్రతినిధులే ఇంటింటికీ వెళ్లి ప్రజల అవసరాలను గుర్తిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అన్ని డివిజన్లలో అస్తవ్యస్థంగా ఉన్న రోడ్ల దుస్థితిని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ దృష్టికి రావడంతోనే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నట్లు మల్లాది విష్ణు చెప్పారు. ఇందులో భాగంగా రూ. 19.96 లక్షలతో 63 వ డివిజన్ ఉడా కాలనీ ఆంజనేయ స్వామి గుడి రోడ్డు., రూ. 19.97 లక్షలతో రాధానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించుకోవడం జరిగిందన్నారు. 64 వ డివిజన్లో రూ. 19.87 లక్షలతో కమ్యూనిటీ హాల్ రోడ్డు., రూ. 19.97 లక్షలతో కండ్రిక సెంటర్ వద్ద మరో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మరోవైపు కండ్రిక గ్రామం నుంచి ఎన్.ఎస్.సి.బోస్ నగర్ వరకు రూ. 3.30 కోట్ల డి ఎమ్ ఎస్ టి ఫండ్ తో త్వరలో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. అలాగే కండ్రిక - ఉడాకాలనీలను కలుపుతూ రూ. 2.50 కోట్ల డి ఎమ్ ఎస్ టి ఫండ్ తో బీటీ రోడ్డు నిర్మాణానికి టెండర్లను పిలవనున్నట్లు చెప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాగితాలపై తప్ప పనులు ఎక్కడా కార్యరూపం దాల్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల కాలంలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించామని పేర్కొన్నారు. ప్రతి సచివాలయానికి కేటాయించిన రూ. 20 లక్షల నిధులతో.. ప్రజల సౌకర్యం కోసం అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారి నేతృత్వంలో సెంట్రల్ నియోజకవర్గం అభివృద్ధిలో కొత్తపుంతలు తొక్కుతోందని మేయర్ అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వాన్ని మరోసారి నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఈఈ(ఇంజనీరింగ్) శ్రీనివాస్, 30వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ జానారెడ్డి, నాయకులు పసుపులేటి యేసు, మోదుగుల గణేష్, సీహెచ్ రవి, ఎం.రాజేశ్వరి, పందిరి వాసు, జిల్లేల్ల శివ, వరాలమ్మ, మాతా మహేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాసినో, పేకాటని రాష్ట్ర క్రీడలుగా తయారుచేసిన దౌర్భాగ్యం ఈ ముఖ్యమంత్రికే చెల్లుతుంది:మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, బుద్ధ ప్రసాద్..



అవనిగడ్డ : ఆగస్ట్ 03, ప్రజాపాలన అవనిగడ్డ నియోజకవర్గంలో జరిగిన మత్స్యకారుల సామాజిక అభివృద్ధి సదస్సులో పాల్గొని మీడియాతో కొల్లు రవీంద్ర,బుద్ధ ప్రసాద్.. మాట్లాడుతూ.. అవనిగడ్డ నియోజకవర్గంలో ఎంతో ప్రాముఖ్యం చెందిన జల క్రీడలను ప్రోత్సహించడానికి గత ప్రభుత్వ హయాంలో నేను క్రీడా శాఖ మంత్రిగా స్కూల్ మరియు బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కొరకు దాదాపు 3 కోట్ల రూపాయలు క్రీడా శాఖ నుంచి సాంక్షన్ చేయించడం జరిగింది. చాలామంది యువత ఈ క్రీడలో ప్రాముఖ్యం పొంది శిక్షణ తీసుకొని ఇదే నియోజకవర్గ నుంచి ఇద్దరు మహిళలు నేషనల్ లెవెల్లో పాల్గొనడం గర్వకారణం..ఈ రోజు ఆ బిల్డింగ్ చూస్తుంటే చాలా బాధేస్తుంది. తెదేపా హయాంలో దాదాపు 90% పనులు పూర్తయ్యాయి. ఇంకో 10 శాతం పూర్తి చేస్తే ఆ బిల్డింగ్ ఎంతోమంది క్రీడాకారులకు ఉపయోగపడేది.కానీ అది పూర్తి చేయకుండా ఈ రోజు దాన్ని ఒక బార్ ల తయారు చేసి బీర్ సీసాలతో, అసాంఘిక కార్యకలాపాలు చేసే విధంగా తయారుచేశారు. ఈ ముఖ్యమంత్రి కి ,మంత్రులకి , ఎమ్మెల్యేలకి క్రీడలు అంటే క్యాషినోలు పేకాట క్లబ్ లు గానే కనబడుతున్నాయి. ఈ రాష్ట్రంలో యువతకి నిజమైనటువంటి క్రీడలు ఆడే పరిస్థితి లేదు.దేశంలో ఏ రాష్ట్రంలోనైనా సమర్థత ఉన్న క్రీడాకారులని ప్రోత్సహిస్తారు. కానీ ఆంధ్రప్రదేశ్లో మాత్రం డబ్బులు ఉన్నవారికే క్రీడాకారులుగా తయారు గుర్తిస్తున్నారు. ప్రజలు మిమ్మల్ని గెలిపించింది ప్రజా సమస్యల తీర్చడానికి. కానీ మీరు చేస్తుంది ఏంటి..?ఎంతసేపు ప్రతిపక్షాలునీ తిట్టడానికి, దందాలు దౌర్జన్యాలు ఇసుక మాఫియా చేస్తున్నారు.ఇంకా మీ అధికారం కొన్ని నెలలు మాత్రమే కనీసం ఈ ఉన్న సమయంలో అయినా ప్రజలకి న్యాయం చేయండి.

## విజయ వంతంగా ముగిసిన జగనన్న సురక్ష కార్యక్రమం

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమం చరిత్ర సృష్టించిందని గన్నవరం మండల సచివాలయ కన్వీనర్ కైలే శివకుమార్ తెలిపారు.గన్నవరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ ఏ రాష్ట్ర ప్రభుత్వమూ రికార్డు సమయంలో అత్యధిక సేవలు అందించే ఇలాంటి కార్యక్రమాల అమలుకు ప్రయత్నించలేదన్నారు.జులై 1 నుంచి 31వ వరకు 30 రోజులు పాటు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. అర్హులెవ్వరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందకుండా మిగిలిపోరాదన్న లక్ష్యంతో ప్రజలకు అవసరమైన సేవలు అందించేలా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ మోహన్ రెడ్డి జూన్ 23, 2023 న ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన అమలుకు ఆదేశించారని తెలిపారు.ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లకు సంబంధించిన సమస్యలను గుర్తించేందుకు వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించారని తెలిపారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో మండల స్థాయి అధికారులు శిబిరాలు నిర్వహించి అక్కడికక్కడే పౌరులకు అవసరమైన సర్టిఫికెట్లను ఉచితంగా అందించారని తెలిపారు.మండల పార్టీ అధ్యక్షుడు, కన్వీనర్ పడమట సురేష్,నీలం బాలు మాట్లాడుతూ జూలై 1 నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 15,004 సచివాలయాల్లో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గన్నవరం నియోజకవర్గ పరిధిలోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల్లో లక్ష 805 కుటుంబాలను సర్వే చేయడం జరిగిందన్నారు.

## మద్యం, మత్తు పదార్థాలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలి: మండలానికి ఒక మంచి షాప్ మాత్రమే అనుమతించాలి

**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం డిమాండ్**



మచిలీపట్నం టౌన్ : ఆగస్ట్ 03, ప్రజాపాలన : బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో, మన రాష్ట్రంలోనూ మహిళలపై హింస రోజురోజుకి విపరీతంగా పెరుగుతున్నదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న ఈ తరుణంలో హింసను అరికట్టేవరకు మహిళలందరూ ఉద్యమం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మచిలీపట్నం నగర కార్యదర్శి కొడాలి సుజాత పిలుపునిచ్చారు. ఈరోజుగురువారం రాజుపేట లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో హింసపై మహిళల పోరుయాత్ర జూలై 28 నుండి ఆగస్టు 8 వరకు జరుగుతున్న రాష్ట్ర యాత్రను జయప్రదం చేయాలని, ఆగస్టు 8న జింఖానా గ్రౌండ్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రిక విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి మహిళల పట్ల చులకనా భావంఉంది అని, దానివల్లే స్త్రీలను రెండవ స్థాయి వ్యక్తులుగా, లైంగిక వస్తువులుగా చూపెడుతున్నారనిఆమె అన్నారు. గత కాలంలో మహిళలపై ఆంక్షలు విధించి, అణచివేతకు గురిచేసిన పురుషాధిపత్య సిద్ధాంతాన్ని తిరిగి సమాజంపై మహిళలపై బలవంతంగా రుద్దుతున్నారని ఆమె అన్నారు. మన రాష్ట్రంలో ఇటీవల కాలంలో క్రైమ్ రేటు విపరీతంగా జరిగిందన్నారు. కృష్ణా నది తీరంలో యువజంటపై దాడి, గుంటూరులో డెంటల్ విద్యార్థి హత్య, రమ్య హత్య, విశాఖలో వరలక్ష్మీ వచ్చా ఈ కాలంలో సంచలనం కలిగించాయి. 2020 కంటే 2021లో మహిళలపై నేరాలు 20 శాతం పెరిగాయని (14603ు17736)గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. నిర్భయ దిశ కేవలం ప్రచారానికే పరిమితం అయ్యాయని, మద్యం మత్తు మందులు ప్రధానంగా ఈ నేరాలు పెరగటానికి ఒక కారణం అని అనేక సర్వేలు తెలుపుతున్నప్పటికీ వాడిని అరికట్టే చర్యలు ప్రభుత్వం చేపట్టలేదని ఆమె అన్నారు. మహిళల సమస్యలు పరిష్కారం కోసం, హక్కుల రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మహిళలపై పెట్టే నిమిషాలు వ్యతిరేకిస్తూ ఆగస్టు 8న విజయవాడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలనిఆమె కోరారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో మహిళా సంఘం కమిటీ సభ్యురాలు బూర భవాని, పేటేటి. స్రవంతి, తాడంకి. స్వర్ణలత, పేటేటి ఎస్తేరమ్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శుక్రవారం 04, ఆగష్టు 2023

# పాలనా వైఫల్యంతోనే మణిపూర్ మంటలు

1949 అక్టోబర్ 15న భారత్‌లో అంతర్భాగమైన మణిపూర్, కొన్ని దశాబ్దాల పాటు కేంద్ర పాలిత ప్రాంతంగా కొనసాగి, అనేక పోరాటాల ఫలితంగా 1972లో ఒక రాష్ట్రంగా అవతరించింది. సుమారు 30 వరకూ వివిధ కులాలు, తెగలు ఉన్నా, ముఖ్యంగా మూడు తెగలు మైతీ, నాగా, కుకీలు మెజారిటీగా ఉన్నారు. రాష్ట్ర జనాభా దాదాపు 38 లక్షలు. వీరిలో అత్యధికులు అనగా 60శాతంగా ఉన్న మైతీలు ఇతరుల పై పైచేయి కొనసాగిస్తున్నారు. 60 మంది శాసనసభ్యుల్లో 40 మంది శాసనసభ్యులు మైతీ తెగకు చెందినవారే. దీంతో గత కొన్నేండ్లుగా వీరి కి లాభపడే విధంగా వివిధ రకాల అటవీ చట్టాలు తయారు చేసుకుంటూ, కొన్ని రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. నాగా, కుకీలపై ఆధిపత్యం కోసం, వారిని పారదోలే పథకాలు రచిస్తున్నారు. తరచూ హింసాత్మక ఘటనలు చేపడుతూ అస్తవ్యస్తం చేస్తున్నారు. దీంతో మైతీలు వర్సెస్ నాగా, కుకీలు మధ్య తరచూ ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ కూడా మైతీల పక్షపాతిగా వ్యవహరించడంతో ఈ ఘర్షణలు నేడు తారాస్థాయికి చేరుకున్నాయి. గత మూడు నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న ఘర్షణలపై ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భారత్‌లో ప్రజాస్వామ్యం ధ్వంసమవుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపిస్తున్నాయి. ఇటీవల కాలంలో వెలుగు చూసిన మహిళల నగ్న ఊరేగింపు, అఘాయిత్యాలు, హత్యలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. నెలల తరబడి మౌనవ్రతం చేసిన ప్రధాని నోరు విప్పి 'ఇది చాలా అమానుషం, దోషులను కఠినంగా శిక్షిస్తాం' అంటూ సానుభూతి కురిపించే ప్రయత్నం చేశాడు. దీంతో రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు మణిపూర్‌లో అల్లర్లను నియంత్రించడంలో విఫలం చెందాయని తేలిపోయింది. దీనికి తోడు, సుప్రీంకోర్టు కూడా మణిపూర్‌లో జరిగిన సంఘటన పట్ల తీవ్రంగా స్పందించింది. సుమోటోగా కేసు స్వీకరించింది. సాక్షాత్తు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ 'మణిపూర్ విషయం మీరు చూస్తారా (లేదా) మమ్మ ల్నే చూడమంటారా'%ొ%అని ఘాటుగా స్పందించారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడిన దోబూచులాట బట్టబయలైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి, ఘనంగా 75 సంవత్సరాల ఆజాదీకా అమృతోత్సవాలు బాగా జరుపుకున్నా అసలు దేశంలో అట్టడుగు వర్గాల ప్రజలు ఎలా ఉన్నారు? వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులు ఎలా ఉన్నాయో తులనాత్మక అధ్యయనం చేస్తున్నారా? అనే ప్రశ్న నేడు అందరి మదిలో మెదిలే అంశం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర పాలకులు అధికారం చేపట్టిన నాటినుంచి, ఆ అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసమే పదవీకాలం అంతా వెచ్చిస్తున్నట్టు కనపడుతుంది తప్ప, దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య సమర యోధులు ఆశించిన ఫలాలు, రాజ్యాంగ ఆశయాలు అందుతున్నాయా అని చూడకపోవడం పెద్ద పరిపాలనా లోపం అని ఇకనైనా పాలకులు గ్రహించాలి. కేంద్ర పాలకులు తమ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజల మధ్య కులాలు, తెగలు మతాలు, భాషలు, వివిధ రకాల దాడులతో చిచ్చులు పెడుతూ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది శోచనీయం. విదేశీ శత్రుదాడులు, ఉగ్రవాదులు నుంచి దేశాన్ని కాపాడేందుకు ఎంత శ్రమ, ఖర్చు అవుతుందో.. అంతకు మించి ఈ పాలకుల వైఫల్యం కారణంగా దేశంలో జరిగే అంతః కలహాల వల్ల కలిగే నష్టాలకు అంతకుమించి ఖర్చవుతుందని గ్రహించాలి. ప్రజాధనం వృథా అవుతున్నది. అనేక మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితి, ఆస్తి నష్టం కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పాలకులు రాజ్యాంగ స్ఫూర్తితో పాలన అందించాలి. అందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలి. విద్యా, వైద్యం, నీరు, కూడు, గుడ్డ, నీడ అందించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. మేధో వలసలు నివారించాలి. ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో మన భారతీయ మేధావులు విదేశాలకు తరలి పోతున్నారు. జీఎస్టీ ప్రతి నెలా ఒక లక్షా యాభై వేల కోట్ల రూపాయలు దాటిందని, త్వరలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందుతుందని కూడా చెబుతున్న పాలకులు, అసలు భారతదేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రజల సమస్యల పట్ల ఆలోచన చేస్తున్నా రా? మహిళలు, రైతులు, మైనారిటీలు, గిరిజనులు, అట్టడుగు బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి ఏ చర్య లు తీసుకోవాలి అనే విషయాన్ని మరిచిపోవడం బాధాకరం. కనీ సం టమోటా ధరలను నియంత్రించే విధానం కనుచూపు మేరలో కనపడటంలేదు. గత మే నుంచి మణిపూర్ మంటల్లో కాలి బూడిదవుతుంటే, దేశ ప్రధాని కనీసం ఒకసారైనా ఆ రాష్ట్రాన్ని సందర్శించిన దాఖలాలు లేవు. కానీ, అదే సమయంలో ఎన్నికల క్యాంపెయిన్ కోసం కర్ణాటక రాష్ట్రంలో పలుమార్లు పర్యటించారు. అంటే ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు. మాకు మాత్రం అధికారమే కావాలి అన్నట్టున్నది. అదే విధంగా వివిధ పార్టీలతో భవిష్యత్తులో అధికారం చేపట్టేందుకు కార్యాచరణ సమావేశాలు, విదేశీ పర్యటనలకు సమయం ఉంటుంది కానీ, స్వదేశంలో ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి సమయం కేటాయించకపోవడం బాధాకరం. ప్రపంచానికి, ప్రజలకు వాస్తవాలు తెలియకుండా ఉండటానికి మాత్రం ఇంటర్నెట్ షట్ డౌన్ చేయడం, మీడియాపై ఉక్కు పాదం మోపడం తరచూ చేస్తున్నారు. ప్రజాస్వామ్య హక్కులను తుంగలో తొక్కుతున్నారు. అసలు భారతదేశ విశిష్ట లక్షణం భిన్నత్వంలో ఏకత్వం అనే విషయాన్ని నేటి పాలకులు మరచిపోవడమే పెద్ద సమస్య. ఇదే నేడు దేశంలో అనేక సమస్యలకు కారణం కూడా. ప్రభుత్వాలు ఏవైనా ప్రజాస్వామ్య పద్ధతిలో, రాజ్యాంగ స్ఫూర్తితో పాలన అందించాలి. రాజ్యాంగ సంస్థలు, స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థలను ఒక క్రమ పద్ధతిలో పనిచేసే అవకాశం అధికార పార్టీలు కలిగించాలి. అప్పుడు మాత్రమే దేశంలో అన్ని చోట్లా అందరూ ఆనందంగా జీవిస్తారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారత్ విశిష్టత మరింత ఇనుమడిస్తుంది.

# ఆవు పేడ కాదు... కావాల్సింది సెమీ కండక్టర్ల పరిశోధన !

ప్రధాని నరేంద్ర మోడీ గారికి,

అయ్యా! ప్రతి నెలా మీ మన్ కీ బాత్ అంశాలను చదివే వారిలో నేనూ ఒకరిని. ఒక జర్నలిస్టుగా జన్‌కీ బాత్‌లో ఉన్న కొన్నింటిని ఈ బహిరంగ లేఖ ద్వారా మీ ముందుకు తీసుకు వస్తున్నాను. జులై 28-30 తేదీలలో గుజరాత్ రాష్ట్ర రాజధాని గాంధీనగర్ లోని మహాత్మా మందిర్‌లో తమరు సెమికాన్ ఇండియా 2023 రెండవ వార్షిక సమావేశాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంగా దేశమంతటా పత్రికల్లో పూర్తి పేజీ ప్రకటనలు కూడా జారీ చేశారు. దేశాన్ని సెమీకండక్టర్ల కేంద్రంగా మార్చుతామని, మూడు వందల కాలేజీల్లో సెమీకండక్టర్ కోర్సులను ప్రవేశపెడతామని తమరు ప్రకటించటం సంతోషం. గతంలో దేశంలో జరిగిన అనర్ధాలకు, దేశం వెనుకబడి ఉండటానికి, మనకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం రాకపోవటానికి నెహ్రూనే కారణం అని బిజెపి, దాని మాతృసంస్థ సంఘ పరివారం తకీమని సమాధానం చెబుతుంది. సెమీకండక్టర్ల రంగంలో వెనుకబడటానికి కూడా నెహ్రూనే నిందిస్తారా?

ఎయిర్‌బస్‌లో అనేక దేశాలను అలా వెళ్లి ఇలా చుట్టివచ్చిన మీరు సెమీకండక్టర్ బస్‌ను ఎలా మిస్ అయ్యారన్నది చాలా మందికి అర్ధం కావటం లేదు. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తరువాత వచ్చిన ప్రధానులెవరికీ (వారిలో అటల్ బిహారీ వాజ్‌పేయి ఉన్నదీ లేనిదీ తెలియదు) దూరదృష్టి లేదని విమర్శించే మీ అనుయాయులు (సుబ్రమణ్య స్వామిని పక్కన పెడదాం) మీ గురించి ఏం చెబుతారో తెలియదు. ఎందుకంటే కాంగ్రెస్ యాభై సంవత్సరాలలో చేసిన దాన్ని మీరు తొలి ఐదు సంవత్సరాల్లోనే చేసి చూపించారని గత ఎన్నికలపుడు ప్రచారం చేశారు. చేసిందేమిటో సాధికారిక సమాచారాన్ని జనానికి అందిస్తే వాస్తవం తెలుస్తుంది. మన దేశంలో మీ కంటే ముందు నుంచి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్‌హెచ్‌ఎఫ్‌ఎస్) పేరుతో వివరాలను సేకరిస్తున్నారు. దానిలో మీ పాలనలో అనేక సూచికలు దిగజారినట్లు కనిపించింది. మీ ఏలుబడిలో నిరుద్యోగం పెరిగిందన్న సమాచారాన్ని గత లోక్‌సభ ఎన్నికల ముందు తొక్కిపెట్టిన సంగతి మీకు చెప్పనవసరం లేదు. వచ్చే సర్వేలో ఎలాంటి ఫలితాలు వస్తాయోనని సమాచారాన్ని సేకరించే పద్ధతిని రూపొందించే సంస్థ అధిపతినే తప్పించారని జనం అనుకుంటున్నారు.

నరేంద్ర మోడీ పెద్ద విజనరీ అంటే భూత, వర్తమాన, భవిష్యత్‌ను చూడగలిగిన దృష్టి కలవారని ప్రచారం చేశారు. నిజమే కావచ్చు, సర్వేల్లో వచ్చే సమాచారం ఎలాంటిదో మీకు ముందే తెలిసి ఉంటుంది గనుక దాని రూపకర్తనే తొలగించారు. అన్నట్లు మరిచాను. ఈ ఏడాది మీ మీద ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతాయని మీరు ముందే గ్రహించి ఆ విషయాన్ని ఎన్నో సంవత్సరాల ముందే మీరు చెప్పినట్లు కొందరు సామాజిక మాధ్యమంలో మీ గొప్ప గురించి ప్రచారం చేస్తున్న పోస్టు ఉంది. దాని నిజానిజాలు మీకే ఎరుక. నిజంగా మీకు తెలిసి ఉంటే మణిపూర్ దురంతాన్ని ఎందుకు నివారించ లేకపోయారు అన్న ప్రశ్న వస్తోంది. దాన్ని వదలివేద్దాం. నాలుగవ తరం పారిశ్రామిక విప్లవం గురించి కూడా మీరు చెప్పారు. పిండి లేకుండా రొట్టెలు రావు కదా? దానికి అవసరమైన పరిశోధన, అభివృద్ధి రంగాల ప్రాధాన్యత, దానిలో సెమీకండక్టర్ల గురించి ప్రధాని కాగానే లేదా అంతకు ముందు గుజరాత్ సి.ఎం గా ఎందుకు పసిగట్టలేకపోయినట్లు? ఈ రంగానికి నిధుల కేటాయింపు కేంద్ర ప్రభుత్వం లేదా ప్రైవేటు సంస్థలు చేయాల్సి ఉంది. రెండూ జరగటం లేదు. ముంబై కేంద్రంగా పని చేస్తున్న గేట్‌వే హౌస్ అనే ఒక మేథో సంస్థ 2015 జనవరి పదహారున టెక్నాలజీ పరుగులో చైనా ముందు భారత్ ఓడిపోనుందా అనే శీర్షికతో ఒక విశ్లేషణను ప్రచురించింది. మీ సలహాదారులకు దీని గురించి తెలియదని అనుకోలేము. లేదా ఇలాంటి వాటిని పట్టించుకోకపోతే మన




దేశ ఖర్మ అనుకోవటం తప్ప చేసేదేమీ లేదు. దానిలో పరిశోధన, అభివృద్ధి ఖర్చు గురించి చర్చించారు. 1991 నుంచి చైనా పరిశోధన ఖర్చును ఏటా 19 శాతం పెంచుతూ 2012 నాటికి జిడిపిలో 1.97 శాతానికి చేరినట్లు పేర్కొన్నారు. అప్పటికి మన దేశ ఖర్చు 0.9 శాతం మాత్రమే ఉంది. ఫస్ట్ పోస్ట్ అనే పత్రికలో 2023 ఫిబ్రవరి ఒకటిన ప్రచురితమైన ఒక విశ్లేషణలో జిడిపిలో మన దేశ తాజా ఖర్చు 0.7 శాతమే అని చైనా 2.1 శాతంగా పేర్కొన్నారు. జిడిపిలో రెండు శాతం ఖర్చు చేయాలని గతంలో వాజ్‌పేయి సర్కార్ కూడా చెప్పింది. దూరదృష్టి గల మీ పాలనలో గతం కంటే తగ్గిందేమిటి? మన దేశంలో నిపుణులకు, పరిశోధకులకు కొరత ఉన్నదా ?

కుహనా అంశాలమీద పరిశోధనకు మీరు చూపుతున్న శ్రద్ధ సెమీకండక్టర్ల వంటి ప్రాధాన్య రంగాల మీద లేదు. ఆవు పేడ, మూత్రం, పాలలో బంగారం ఉందా, ఇంకా ఏవైనా ఉన్నాయా అంటూ పరిశోధనలకు ప్రజాధనాన్ని ప్రభుత్వం వృథా చేస్తున్నదని 2020 సంవత్సరంలో వందలాది మంది శాస్త్రవేత్తలు ప్రభుత్వ తీరుతెన్నులను తప్పు పడుతూ ఆ పరిశోధనలను ఆపివేయాలని కోరినా మీరు పట్టించుకోలేదు. అంతకు ముందు 2017లో పంచగవ్య గురించి ఆయుర్వేద పుస్తకాల్లో రాసిన వాటిని రుజువు చేసేందుకు పరిశోధనలు చేసేందుకు ప్రభుత్వం పూనుకుంది. మొత్తంగా పరిశోధనలకు తగినన్ని నిధులు కేటాయించకుండా ముందుకు పోవటానికి మీ దగ్గర మంత్రదండమేదైనా ఉంటే హాంఫట్ అంటూ తిప్పండి. ప్రతి లక్ష మంది జనాభాకు ఇజ్రాయెల్‌లో 834, దక్షిణ కొరియా 749, అమెరికాలో 441, చైనాలో 130 మంది పరిశోధకులు ఉండగా మన దేశంలో కేవలం 25 మంది మాత్రవే ఉన్నారని చెప్పటం మీకు ఇష్టముండదని తెలిసినా తప్పటం లేదు. తినేందుకు బంగాళాదుంప, అరటి చిప్స్ లేకున్నా రోజు గడుస్తుందిగానీ ఎలక్ట్రానిక్స్ చిప్స్ లేకుండా మనకు క్షణం గడవదంటే అతిశయోక్తి కాదు. ప్రపంచంలో నిపుణులైన సెమీకండక్టర్ రూపకల్పన ఇంజనీర్లు ప్రపంచం మొత్తంలో ఉన్నవారిలో 20 శాతం మంది మన దేశంలో ఉన్నారని అంచనా. వారందరినీ విదేశీ కంపెనీలకు చౌక శ్రామికులుగా సమర్పించటం తప్ప ఇప్పుడు జరుగుతున్నదేమైనా ఉందా? వారు సాధించే పేటెంట్లు మన దేశానికి దక్కవు. మన ఇంజనీర్లు ఐటి రంగంలో ముందున్నారు. దీనికి మీ సర్కార్ ప్రత్యేకంగా చేసిందేమీ లేదు. హార్డ్‌వేర్ రంగంలో ఆ స్థితి లేదు. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువ భాగం మనం దిగుమతి చేసుకుంటున్నార. అదే విధంగా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలతో విదేశీ కంపెనీలు రూపకల్పనలో లబ్ధి పొందటం తప్ప చిప్స్ తయారీ మన దేశంలో ఎంతమేరకు జరుగుతుందన్నది ప్రశ్నార్ధకమే. ప్రస్తుతం అమెరికా మైక్రాన్ కంపెనీ ఎక్కడో ఉత్పత్తి చేసిన వాటిని మన దేశంలో పరీక్షించి ప్యాకింగ్ చేయిస్తున్నది. దానితోనే పండగ చేసుకుందామా ?

గత పది సంవత్సరాలుగా ఈ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారు. దీనికి కూడా నెహ్రూ, కాంగ్రెసే కారణం అని మీ మద్దతుదార్లు చెప్పినా ఆశ్చర్యంలేదు.

అమెరికా వాణిజ్య మంత్రి గినా రైమండోతో మన మంత్రి పియూష్ గోయల్ 2023 మార్చి పదవ తేదీన సెమీకండక్టర్ల సరఫరా, నూతన ఆవిష్కరణల భాగస్వామ్యం గురించి ఒక ఒప్పందం చేసుకున్నారు. అంతకు ముందు జనవరిలో సంక్లిష్టమైన, వర్ధమాన సాంకేతికతల (ఐసిఇటి) సహకారం గురించి ఒప్పందం జరిగింది. చిత్రం ఏమంటే అధ్యక్ష కార్యాలయం వెల్లడించిన వాస్తవాల పత్రంలో మిగతా అంశాల గురించి ఉంది తప్ప సెమీకండక్టర్ల మీద నిర్దిష్టంగా ఏమీ లేదు అని కార్నెగీ ఇండియా వెబ్‌సైట్‌లో 2023 మే నెల 23వ తేదీన కోణార్క భండారీ రాశారు. మన దగ్గర దానికి భిన్నమైన సమాచారం ఉంటే ఆ పత్రాన్ని విడుదల చేస్తే వాస్తవం తెలుస్తుంది. మనదేశంలో ఉత్పత్తి చేసి ఎగుమతి చేసే వాటిని ప్రోత్సహించేందుకు ఉత్పాదకతతో ముడివడిన ప్రోత్సాహక (పిఎల్‌ఐ) పథకాన్ని 2021 నుంచి ఐదేళ్లలో రూ.1.97 లక్షల కోట్లు ఇచ్చే ప్రవేశపెట్టారు. కానీ దాన్ని ఆచరణలో ఉత్పత్తి బదులు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న విడిభాగాలను ఒక దగ్గర చేర్చే సెల్‌ఫోన్లకు, చిప్స్ పరీక్షలకు ఇస్తున్నారు. అందుకే భలే మంచి పథకం, వదలితే దొరకదని పోలోమంటూ ఆపిల్, మైక్రాన్ వంటి కంపెనీలు మన దేశానికి వస్తున్నాయి.

రెండు దిగ్గజ దేశాలైన అమెరికా, చైనా సెమీకండక్టర్ల రంగంలో పైచేయి సాధించేందుకు భారీ సబ్సిడీలతో పోటీ పడుతున్నాయి. అదే సమయంలో చైనా తన స్వంత రూపకల్పన, ఉత్పత్తికి గాను భారీ మొత్తంలో పరిశోధనకు నిధులు వెచ్చిస్తున్నది. మన దేశంలో ఒక సమగ్ర విధానాన్ని కూడా ఇప్పటికీ రూపొందించుకోలేకపోయాము. ఆలూ లేదూ చూలూ లేదు అన్నట్లుగా ఉంటే మన దేశాన్ని సెమీకండక్టర్ హబ్‌గా మారుస్తానని మీరు చెబుతున్నారు. వరల్డ్ పాపులేషన్ రివ్యూ తాజా (2023) సమాచారం ప్రకారం సెమీకండక్టర్ల ఉత్పత్తిలో తైవాన్, దక్షిణ కొరియా, జపాన్, చైనా, అమెరికా తొలి ఐదు స్థానాల్లో ఉన్నాయి. ఫ్యాబ్రికేషన్‌లో 2022 డిసెంబరు నాటికి జపాన్‌లో 102, తైవాన్ 77, అమెరికా 76, చైనా 70, జర్మనీ 20, బ్రిటన్ 12, మలేషియా 7 ప్లాంట్లను కలిగి ఉన్నాయి. తరువాత స్థానాల్లో ఇజ్రాయెల్, నెదర్లాండ్స్ ఉన్నాయి. గుజరాత్‌లో 70 శాతం సబ్సిడీ ఇచ్చి అమెరికా మైక్రాన్ కంపెనీతో ఒక పాకింగ్ కేంద్రాన్ని పెట్టించి దీంతో ప్రపంచ హబ్‌గా మారుస్తానని మీరు జనాలకు చెబుతున్నారు. ఇది ఎంత కాలం నడుస్తుంది? అమెరికా మనలను తన సహజ భాగస్వామిగా పరిగణిస్తున్నదని, పిలిచి పెద్ద పీటవేస్తున్నదని చెబుతున్నారు. గతేడాది (2022) మార్చి నెలలో తొలిసారిగా అమెరికా చొరవతో చిప్స్ 4 లేదా ఫాబ్ 4 కూటమి ఏర్పడింది. దానిలో తైవాన్, జపాన్, దక్షిణ కొరియా ఇతర భాగస్వాములు తప్ప మనకు చోటు లేదు. ప్రపంచ సెమీకండక్టర్ల పరిశ్రమలో 70 శాతం వాటా ఈ నాలుగు దేశాలదే. విధాన రూపకల్పన, ఉత్పత్తిలో పరస్పరం సహకరించుకొనేందుకు, విస్తరణకు దీన్ని ఏర్పాటు చేశారు.

గత తొమ్మిది సంవత్సరాల్లో దేశ అప్పును విపరీతంగా పెంచివేశారు. కాగ్ ఖరారు చేసిన గణాంకాల ప్రకారం 2014 మార్చి 31 నాటికి కేంద్ర ప్రభుత్వ అప్పు రూ.50,68,235 కోట్లు. కాగా 2015 మార్చి నాటికి అంటే తొలి ఏడాది దాన్ని రూ.56,07,315 కోట్లకు తరువాత మీరు దాన్ని ఎడాపెడా పెంచారు. కేవలం మీరు చేసిన అప్పు 2024 మార్చి నాటికి రూ.118,78,431 కోట్లకు పెంచుతామని ప్రతిపాదించారు. మీరు అధికారానికి వచ్చినపుడు కేంద్ర ప్రభుత్వ రుణం జిడిపిలో 67.1 శాతం కాగా 2021లో 88.5 శాతానికి పెరిగింది, 2023 నాటికి అది 83.1 శాతంగా ఉంది. ఇంత చేసిన వారు పరిశోధనకు పెంచకపోగా ఎందుకు తగ్గించిందీ ఏదైనా ఒక మన్‌కీ బాత్‌లో చెబితే సంతోషం. ఆవు పేడ పరిశోధన నిధులు సెమీ కండక్టర్లకు మళ్లించండి, సబ్సిడీలతో పాటు పరిశోధనలకూ నిధులు ఇవ్వండి. ఇప్పటికి ఇంతటితో ముగిస్తున్నా.

# వరదలు బైటపెట్టిన 'అభివృద్ధి' బండారం!

వారం రోజుల పాటు కురిసిన వర్షాలకే తెలంగాణ అతలాకుతలమైంది. దీన్నిబట్టి రాష్ట్ర అభివృద్ధి ఏ రీతిలో ఉందో, ఎంత నాణ్యతగా ఉందో అర్థమవుతుంది. గ్రామాలు, పట్టణాలు, నగరాలు అంతటా ఇదే దుస్థితి ఎందుకు దాపురించినట్టు? చాలా మంది ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు, అధికారులు చిన్న చిన్న కుంటలను, చెరువులను కబ్జా చేసి వాటిని పూడ్చివేసి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ డబ్బే పరమావధిగా దౌర్జన్యం చేస్తున్నారు. ప్రభుత్వం చూడనట్లు వ్యవహరిస్తున్న ఫలితమే ఇది. అద్భుతంగా అభివృద్ధి చెందిన నగరం అని చెప్పుకుంటున్న హైదరాబాదు సైతం చిన్న వర్షాలనే తట్టుకోకపోతే ఎలా? ఇండ్లు మునిగి, నాలాల్లో మనుషులు కొట్టుకుపోయే దుస్థితి నెలకొన్న దీన్ని మహానగరమనీ, ఐటీ హబ్ అనీ ఎలా అంటారు? తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో ఎంత నాణ్యత ఉన్నదో ఈ వర్షాలతో ప్రజలకు తేటతెల్లమైంది. ప్రతి సంవత్సరం వర్షాలు, వరదలు వస్తాయని తెలుసు. మరి విపత్తులను కొంతైనా ఆపడానికి చెరువులు, కాలువలు, కుంటల మరమ్మతులకు కేటాయించే బడ్జెట్ ఎటు వెళుతున్నట్టు? కాంట్రాక్టర్లు, నేతల జేబుల్లోకే పోతున్నదని అర్థం. నిర్మించిన రోడ్లు, వంతెనలు నాణ్యత లోపం వల్ల ఒక సంవత్సరం లోపలే నాశనమవుతున్నాయి. చెరువులకు గండ్లు పడుతున్నాయిబీ కాలువల కట్టలు తెగి రైతుల పొలాలను ముంచుతున్నాయి. వేల కోట్లలో పంట నష్టం జరిగినా, పశువులు, గొర్రెల ప్రాణ నష్టం జరిగినా రైతుల కన్నీటిని తుడిచే సహాయం అందటం లేదు. వర్షాలు వస్తే అనారోగ్యంతో ఉన్న వారు వైద్యం కోసం వెళ్లడానికి నానాతంటాలు పడుతున్నారు. ఆదివాసుల ప్రాంతాల్లోనే కాదు మైదాన ప్రాంతాల్లోనూ ప్రయాణ సౌకర్యం కరువే. రోగులను, గర్భవతులను, బాలింతలను మంచాల మీద నలుగురు మోస్తూ ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు దాటుతున్న ప్రమాదకర సాహసాలు ఇంకా కంటపడుతూనే ఉన్నాయి. ఎన్నేళ్లు గడిచినా ఇదే పరిస్థితి. బడా కాంట్రాక్టర్ల సంక్షేమం కోసమే తప్ప ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వాలు పనిచేయడం లేదు. నష్టం వేల కోట్లలో జరిగితే తక్షణ సహాయం కింద రూ.500 కోట్లు ఇవ్వడం ఏమిటి? గతంలో ప్రకటించిన నష్టపరిహారమే ఇప్పటివరకు ఇవ్వలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని రైతులు, వరద బాధితులు నమ్మే పరిస్థితి లేదు. వరదల కారణంగా ప్రభుత్వంలోని చాలా రంగాల బలహీనతలు బయటపడ్డాయి. విద్యుత్శాఖ, వ్యవసాయ శాఖ, రోడ్లు రవాణా శాఖ, నీటిపారుదల శాఖ, వైద్యశాఖ, వాతావరణ శాఖ, సమాచార శాఖ, విద్యాశాఖల నిర్వహణలో, పనితీరులో ఎన్ని లోపాలు ఉన్నాయో వెల్లడయింది. ఇన్ని లోపాలున్న రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నదని ప్రజలను ఎలా నమ్ముతారు?

## చంద్రబాబుతోనే మహిళల అభివృద్ధి



నరసాపురం, ఆగస్టు 3 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాశక్తి కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని 27వ వార్డులో నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ పార్టీ నాయకులు, మహిళా నేతలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని వార్డులో ఇంటింటికి తిరిగి మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రకటించిన మహాశక్తి కార్యక్రమంలో భాగంగా దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆడబిడ్డనిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు 15 వందల రూపాయలు, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15 వేల రూపాయల చొప్పున అందజేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, మహిళా సాధికారత సాధించాలన్నా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు బర్రె రామలక్ష్మి, నేదురుమల్లి సావిత్రి, బోరా చిన్నాయమ్మ, కొల్లు పెద్దిరాజు, గల్లా బాబ్జి, వాతాడి ఉమా మహేశ్వరరావు, నాగిడి రాంబాబు, శంకరపు వెంకటేశ్వర్లు, కొమ్మాని శ్రీను పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్లో తాచుపాము కలకలం



మచిలీపట్నం కలెక్టరేట్ : ఆగస్ట్ 03, ప్రజాపాలన :జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో డిఆర్ఓ ఛాంబర్ పక్కనే తాచుపాము కలకలం రేపింది. దీనితో సిబ్బంది ప్రజలు తాచుపామును చూసి బయటికి పరుగులు తీశారు. దాదాపు గంటపాటు తాచుపాము భయంతో కలెక్టరేట్ లోపని స్తంభించింది. ముఖ్యంగా కలెక్టరేట్ చుట్టుపక్కల పరిసరాలు అపరి శుభ్రంగా ఉండడం వల్ల , ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల కలెక్టరేట్ ప్రాంగణమంతా చుట్టుపక్కల అడవిని తలపిస్తోంది. దీనివల్ల క్రిమి కీటకాలు విషపురుగులు చేరడం వల్ల సిబ్బంది ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. స్నాక్ క్యాచర్ వచ్చి పామును పట్టుకున్నాక హమ్మయ్య అంటూ సిబ్బంది తమ పనులలో నిమగ్నమయ్యారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



భీమవరం, ఆగస్టు 3 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనరుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం శ్యామలను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. విజయవాడ నుండి బదిలీపై భీమవరం మున్సిపాలిటీకి వచ్చిన కమిషనర్ ఎం శ్యామల గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసును మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వర్తించి పట్టణాన్ని అభివృద్ధి చేసి మరింత సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన ఆదేశించారు.

## కె.జి.హెచ్ లో వైద్య సేవలు సంతృప్తి కరం: ఎస్.టి కమిషన్ చైర్మన్ డి.వి.జి. శంకరరావు.

విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి ఆగస్టు 3: ఉత్తరాంధ్ర జిల్లాల




నుండి వైద్యం కోసం వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలు సంతృప్తికరం గా ఉన్నాయని ఎస్.టి కమిషన్ చైర్మన్ డి.వి.జి. శంకరరావు అన్నారు. మన్యం జిల్లా కురుపాం నుండి ప్రస్తుతం కె.జి.హెచ్ లో చికిత్స పొందుతున్న మాజి శాసన సభ్యులు జయరాజు ను పరామర్శించేందుకు గురువారం ఉదయం ఎస్.టి కమిషన్ చైర్మన్ డి.వి.జి. శంకరరావు వచ్చారు. రాజేంద్ర ప్రసాద్ వార్డులో చికిత్స పొందుతున్న మాజీ శాసన సభ్యులు జయరాజు ను పరామర్శించి, అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అతనికి అందుతున్న మెరుగైన వైద్య సేవల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసారు. అనంతరం కె.జి.హెచ్ లో ఉన్న ఎస్.టి సెల్ సందర్శించి రిజిష్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు వైద్య సేవలు అందించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో వైద్య సేవలు ఇదే రీతిలో కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఎస్.టి , ఎస్.సి లకు అందించే వైద్య సేవల విషయంలో మాజీ శాసన సభ్యులు జయరాజు సూచనలు కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విదంగా గిరిజన ప్రాంతాల నుండి వచ్చే రోగులకు ట్రైబుల్ సెల్ ద్వారా అంబులెన్స్ సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డా.సివానంద్,డా.సత్యప్రసాద్, డా.సంపత్, కె.జి.హెచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాశక్తి మేనిఫెస్టోతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధిస్తారు

### మల్లిశాల మహాశక్తి రథయాత్రలో జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 3: జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకి గ్యారంటీ మహాశక్తి ప్రచార రథయాత్ర ప్రారంభించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అనంతరం మహిళలతో కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి మహాశక్తి కరపత్రాలను పంపిణీ చేసి మహాశక్తి పథకల ద్వారా మహిళలకు లబ్ధి చేకూరి ఆర్థిక ప్రగతి సాధిస్తారని అన్నారు.అదే విధంగా ప్రతి మహిళా తన కుటుంబంతో ఆనందంగా వుండాలనే ఆలోచనతోనే డ్వాక్రాని సృష్టించి ఆడపడుచులకు అన్నగా చంద్రబాబు నిలిచారని, వడ్డీ లేని రుణాలు, పావలా రుణాలు,స్వయంశక్తి పథకాలతో మహిళలకు కొత్త జీవితాన్ని ఇచ్చారు మన చంద్రబాబు నాయుడు జీవితంలో మహిళలకు పొదుపు నేర్పిన చంద్రబాబునాయుడు గారే నేడు మహాశక్తి అనే పథకంతో మహిళలకు మహోన్నత శక్తులుగా తీర్చిదిద్దనున్నారని ఈ పథకాలు అమలైతే ప్రతి మహిళా కుటుంబానికి రాణిలానే కాదు పథకాల ఫలితాల ద్వారా రాష్ట్రానికే మహారాణులు మారతారని నెహ్రూ ధీమా వ్యక్తం చేశారు. ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి సంవత్సరానికి 15 వేల రూపాయలు, కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తూ, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అందించడమే లక్ష్యంగా మహాశక్తి పథకాన్ని రూపొందించడం జరిగింది . మహిళలందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిశాల సర్పంచ్ సర్వసిద్ధి నూక రత్నం, మాజీ సర్పంచ్ పైడిపాల చంద్రావతి, మల్లిశాల టిడిపి అధ్యక్షురాలు సియాధుల సత్యవతి, కోట సత్యవతి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, యల్లాటి అమ్మాజీ, పోలినాటి ధర్మానందకుమారి, గెద్దాడ సత్యవేణి, గుండుపల్లి సుజాత, గొల్లవిల్లి శ్రీదేవి రాపాక లక్ష్మి, చెక్కా మరియా, తిప్పన సత్యవతి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ ను సందర్శించిన రాష్ట్ర బాలల హక్కుల కమిషనర్ మెంబర్ కే.రాజేంద్రప్రసాద్





కన్నూజర్ల ఆగస్ట్ 3 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ను రాష్ట్ర బా లల హక్కుల కమిషనర్ నెంబర్ డాక్టర్ రాజేంద్రప్ర సాద్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు ఈతనిఖీలో భాగంగా మిడ్ డే మీల్ టాయిలెట్స నాడు నేడు వర్క్స పరిశీ లించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో సమా వేశం ఏర్పాటు చేసి ప్రస్తుతము సమాజంలో ఏ విధం గా మెలగాలి విద్యార్థుల భవిష్యత్తు ఏ విధంగా మలు చుకోవాలి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉపాధ్యాయుల భాగస్వామ్యం సొసైటీ భాగస్వామ్యం గురించి తె లియజేసినారు బాలల హక్కులు విధులు, బాధ్యతల గురించి తెలియజేసినారు విద్యార్థుల యొక్క బం గారు భవిష్యత్తు కోసం చదువుని ఆయుధంగా మలు చుకొని సొసైటీలో మంచి పౌరులుగా తీర్చిదిద్దుకోవా లని విద్యార్థుల మనోగతాన్ని తెలుసుకొని ఉపాధ్యా యులు విద్యాబోధన చేయాలని తెలియజేశారు వి ద్యార్థులతో కలిసి మిడ్ డే మీల్ రుచి చూసినారు అదే విధంగా మండల విద్యాశాఖ అధికారి బి బాలా జీ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యా ర్థులు ఇప్పటినుండే 600 600 కి మార్కులకు గాను యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు దీనికి అనుగుణంగా విద్యార్థులు ఈ రోజు నుండే ఇం టి వద్ద ఉన్నటువంటి టీవీలను బైకులను సెల్ఫోన్లను దూరం చేసి వారి బంగారు భవిష్యత్తు కోసం ఇష్టపడి చదువుకోవాలని ఎటువంటి చెడు ఆలోచనలు చెడు స్నేహాలు చేయకుండా భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టుట కొరకు ఇష్టపడి చదివి మం చిర్యాంకులను సాధించి బంగారు భవిష్యత్తుకు బాట లు వేసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో పా ఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి మరియు ఉ పాధ్యాయులు అందరూ పాల్గొన్నారు పాఠశాల యొ క్క పూర్తి పరిశీలన అనంతరం రాష్ట్ర పరిశీలకులు క మిషనర్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యులు సంతృప్తి వ్యక్తపరి చినారు

## మహాశక్తి ప్రచార రథాన్ని ప్రారంభించిన కాగిత



పెడన : ఆగస్ట్ 03, ప్రజాపాలన :నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మహాశక్తి మ్యానిఫెస్టో ప్రజలందరికీ వివరించాలని కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు గురువారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ దాసరి కరుణ జ్యోతి నేతృత్వంలోని మహిళల బృందం కొనసాగనున్న మహాశక్తి ప్రచార రథనికి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ ప్రకటించిన మహాశక్తి మేనిఫెస్టో పై ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందని అన్నారు.వైసిపి అరాచక పాలనతో ప్రజలు విసుగు చెందారని, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న తమకు ప్రజలు అనేక సమస్యలను తెలియజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు సాదరబోయిన ఏడుకొండలు,జడ్పిటిసి అర్జ నగేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు శలపాటి వరప్రసాద్, కునపరెడ్డి వీరబాబు,పోతన స్వామీ నాయుడు, యక్కల శ్యామలయ్య, హన్ను, పూలబాబు, శీరం ప్రసాద్,దాసరి కరుణ జ్యోతి గారు, నారగాని శ్రీదేవి గారు, రహీం తినేసా గారు, జరీనా గారు, పడమట నాగమల్లేశ్వరి గారు, పూల బాబు గారు, శ్రీనివాస్ గారు, పిన్నింటి రత్తయ్య గారు, బొర్ర కాశీ గారు, చెన్నకేశవ,పెడ్డిరాజులు గారు మరియు తదితర నాయకులు, కార్యకర్తల, అభిమానులు పాల్గొన్నారు.

## గొల్లవానితిప్పలో మహాశక్తి కార్యక్రమం



భీమవరం, ఆగస్టు 3 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం మండలం గొల్లవానితిప్ప గ్రామంలో గురువారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సీతా రామలక్ష్మి ఆధ్వర్యంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక మహిళలకు మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి అంగన్వాడి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ రాజమండ్రి మహానాడులో చంద్రబాబు ప్రకటించిన దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయాలను టిడిపి అధికారంలోకి రాగానే కలగజేయనున్నారన్నారు.తెలుగు మహిళ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ మాట్లాడుతూ ఆడబిడ్డనిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు1500రూ తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15 వేల రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మహాశక్తి టీం సభ్యులు సయ్యద్ నసీమబేగం, ఎండి షబీనా, బి.పద్మ, మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రేపు వెంకన్న, కౌరు పృద్విశంకర్, పట్టణ అధ్యక్షులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, నాయకులు మైలాబత్తుల ఐజాక్ బాబు, అంగర వెంకటేశ్వరరావు, గోల్తి గణపతి, కొయ్యలగడ్డ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలి...!

## కృష్ణా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపరాజిత సింగ్



మచిలీపట్నం కలెక్టరేట్: ఆగస్ట్ 03, ప్రజాపాలన :గురువారం ఉదయం బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రైతు పాలడుగు సత్యనారాయణ పొలంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆయిల్ పామ్ మొక్కలు నాటి మెగా ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు అక్కడే సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పరిశీలించి దాని పెట్టుబడి, ఉత్పత్తి, మార్కెటింగ్ తదితర వివరాలను సంబంధిత రైతు పాలడుగు రమేష్ చంద్రను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో 150 హెక్టార్లలో ఆయిల్ పామ్ తోటల పెంపక కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వేలేరు గ్రామంలోనే 125 హెక్టార్లలో తోటల పెంపక కార్యక్రమం ప్రారంభించుకోవడం గొప్ప విషయమన్నారు. రైతు రమేష్ చంద్ర తన తాతల కాలం నుండి వ్యవసాయాన్ని వారసత్వంగా కొనసాగిస్తూ వివిధ రకాల పంటలను పండించడం అభినందనీయమన్నారు. ఆయిల్ ఫామ్ తోటల సాగు సాగు కోసం ప్రభుత్వం అన్ని విధాల రైతులకు సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ తోటలను సూక్ష్మ సేద్యం కింద చేపట్టేందు కోసం ప్రభుత్వం 29వేల రూపాయల సబ్సిడీ ఇస్తుందన్నారు. అలాగే ఎరువులు ఇన్పుట్ సబ్సిడీ కింద మరో 20 వేల రూపాయలను అందిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకొని రైతులు ఆయిల్ పామ్ తోటల సాగుకు ముందుకు తరలిరావాలన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే స్థానికంగా ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో ప్రతి నెల మొదటి శుక్రవారం మండల స్థాయిలో రెండవ శుక్రవారం, జిల్లా స్థాయిలో మూడో శుక్రవారం జరిగే వ్యవసాయ సలహా మండలి సమావేశాలలో చర్చించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలను రాష్ట్ర స్థాయిలో జరిగే వ్యవసాయ సలహా మండలి సమావేశం దృష్టికి తీసుకునివెళ్లడం జరుగుతుందన్నా రు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఈసారి జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని ఈనెల మూడవ శుక్రవారం బాపులపాడు మండల కేంద్రంలో నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు మాట్లాడుతూ వంటనూనెల ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆయిల్ పామ్ తోటల పెంపకానికి రైతులను ప్రోత్సహిస్తుందన్నారు. వ్యవసాయం లాభసాటిగా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. దేశంలో ఆహార కొరత వస్తుందనే ప్రభుత్వం విదేశాలకు ఆహార ధాన్యాల ఎగుమతులు నిలిపివేసిందన్నారు. దేశాభివృద్ధిలో వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా శాస్త్రవేత్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని, నిల్వ ఉండే పండ్ల రకాలను వారు అభివృద్ధి పరచాలని కోరారు. విజయవాడ ఉద్యాన శాఖ కమిషనర్ కార్యాలయం డిడి ధర్మజా ఆయిల్ ఫామ్ తోటల పెంపకంలో పాటించవలసిన మెలకువలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జే. జ్యోతి, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి విజయలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు శ్రీకాకుళపు నాగేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారులు హరి చంద్ర, చందు జోసెఫ్ అభ్యుదయ రైతులు శర్మ, జిల్లా ఆయిల్ పామ్ సంఘం కార్యదర్శి రాజగోపాలకృష్ణ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ మేనేజర్ శరత్ బాబు తదితర అధికారులు, ఉద్యాన శాఖ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక స్థిరత్వం




పల్నాడు జిల్లా. నరసరావుపేట, జూలై 3 , (ప్రజాపాలన ప్రతినిధి.)క్రీడలు శారీరక దృఢత్వం,మానసిక స్థిరత్వం మరియు వ్యక్తిత్వ వికాసం పెంపొందించుటలో ఎంతగానో దోహదపడతాయని పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ అన్నారు. పలనాడు జిల్లా లోని మద్దిరాల గ్రామం లో జవహర్ నవోదయ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లిప్రాంతీయ కోకో క్రీడా మీట్ - 2023 -24ను ప్రారంభించిన ఎస్పీ .ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్పీ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ... నూతన పల్నాడు జిల్లా ఎస్పీగా జవహర్ నవోదయ విద్యాలయం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాంతీయ కోకో మీట్ -2023-24 ను ప్రారంభించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అని అన్నారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఏదో ఒక ఆటలు మరియు క్రీడల్లో పాల్గొనడం అనేది ఎంతో మంచిది , క్రీడల వలన విద్యార్థులకు శారీరిక దృఢత్వం,మానసిక ఉల్లాసం, వ్యక్తిత్వ వికాసం, మంచి నడవడిక,ఓర్పు, సమన్వయం న వాకారం,నాయకత్వ లక్షణాలు,విషయ సంగ్రహణం మొదలగు లక్షణాలు అలవడి, వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడలు వలన ఆలోచన శక్తి పెంపొంది, సమయానుకూల స్పందన అలవడుతుంది. క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలి, వాటి నుండి ఏ విధంగా బయటపడాలి అనే తెలివితేటలు అలవడతాయని ,. క్రీడలు ఆడటం వల్ల వ్యక్తిగత ప్రయోజనంతో పాటు తల్లిదండ్రులకు, టీచర్లకు, మీ ప్రాంతానికి రాష్ట్రానికి మరియు దేశానికి మంచి పేరు తీసుకురావచ్చు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో నిమగ్నమై ఉండాలని ఆకాంక్షిస్తున్నాను, ఈ కోకో మీట్ లో పాల్గొనేందుకు ఆయా ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ అందరూ క్రీడల్లో బాగా రాణించాలని ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి తెలియజేశారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఆగస్ట్ 3 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం ,లో బ్రాహ్మణ బజార్ అంగన్వాడి కేంద్రంలో బుధవా రం గర్భిణీలు,బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పో షణ కిట్లను ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను వారి సతీమణి సామినేని విమలభాను పంపిణీ చేశా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహా రం తోటే సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని ఆయన తెలి పారు

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**టెండరు ప్రకటన నం. DRM/Works/ BZA/20/2023 తేది: 31-07-2023** PUB/0865

దిగువ పనుల కొరకు ప్రతీ దానికి ఎదురుగా తెలిపిన తేదీన 15.00 గంటల వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

**క్ర.సం. 01 టెండరు నం.** E-12-Central-BZA-2023 **పని పేరు:** KCC బల్లాస్ట్ డిపో వద్ద 50mm గేజ్ గట్టిదైన మరియు మన్నికైన మెషీన్‌తో నలగొట్టబడిన రాతి కంకర సరఫరా మరియు కుప్పగా పోయుట మరియు దానిని మెకానికల్ విధానం ద్వారా రైల్వే హాపర్స్/ ట్రాఫిక్ బల్లాస్ట్ వేగన్లలోకి లోడింగ్ చేయుట. **టెండరు విలువ:** రూ. 228455913/-, **బయానా:** రూ. 1292300/-, **పూర్తిచేయు కాలం:** 36 (ముప్పై ఆరు) నెలలు, **ముగింపు తేది:** 21-08-2023.

**క్ర.సం. 02 టెండరు నం.** E-20-South-BZA-2023 **పని పేరు:** BZA డివిజన్: రైల్వే ద్వారా 37.550km మొత్తం పొడవు కొరకు KAPT-VRJN-VKT/KMLP మధ్య డీప్ స్క్రీనింగ్ పని చేపట్టుట కొరకు ట్యాంపింగ్ మెషీన్‌తో సహా BCMల స్పేరింగ్. **టెండరు విలువ:** రూ. 92,85,394/-, **బయానా:** రూ. 185707/-, **పూర్తిచేయు కాలం:**06 (ఆరు) నెలలు, **ముగింపు తేది:** 21-08-2023.

**క్ర.సం. 03 టెండరు నం.** E-16-North-BZA-2023 **పని పేరు:** ADEN/SLO సబ్-డివిజన్- కాకినాడ పోర్ట్-కొత్త స్టేబ్లింగ్ లైన్లపై 2x4.0m RCC బాక్స్‌గా ప్రతిపాదించిన మరియు వంతెన నం. C407 (Exg.2x3.66m ఆర్చ్) ప్రతిపాదిత విస్తరణ. **టెండరు విలువ:** రూ. 9262126/-, **బయానా:** రూ. 185300/-, **పూర్తిచేయు కాలం:**06 (ఆరు) నెలలు, **ముగింపు తేది:** 21-08-2023.

కాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్: www.ireps.gov.in దర్శించవల్సిందిగా సూచించబడుచున్నారు.
**డివిజినల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ**

**టెండరు ప్రకటన నం. DRM/ Works/ BZA/21/2023, తేది: 01.08.2023** PUB/0866

దిగువ పనుల కొరకు ప్రతిదానికీ ఎదురుగా తెలిపిన తేదీన 15.00 గంటల వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

**క్ర.సం. 01 టెండరు నం.:** E-38-EAST-BZA-2023, **పని పేరు:** విజయవాడ-ఫర్నిచర్, టాయిలెట్లు మొ. వాటితో సహా RPF యొక్క సబ్-ఆర్డినేట్ ఆఫీసర్స్ కొరకు 15 పడకల బ్యారక్ వసతి వీలు కల్పించుటకు ప్రతిపాదన. **టెండరు విలువ:** రూ. 6508206/- **బయానా:** రూ. 130200/- **పూర్తిచేయు కాలం:** 12 (పన్నెండు) నెలలు, **ముగింపు తేది:** 09.08.2023

**క్ర.సం. 02 టెండరు నం.**E-38-EAST-BZA-2023, **పని పేరు: SW-I:** SSE/Works/BZA సెక్షన్‌లో BZA, KI మరియు RYP స్టేషన్ల వద్ద స్టీల్ స్ట్రక్చర్స్ అనగా FOB, షెల్టర్లకు పెయింటింగ్ మరియు FOB లు, మెట్లు, రూఫ్‌లకు మరమ్మతులు. **SW-II:** ADEN/BVRM సెక్షన్: SSE/Works/BVRM సెక్షన్‌లో భీమవరం (BVRM), భీమవరం టౌన్ (BVRT), ఆకివీడు (AKVD), కైకలూరు (KKLR), నర్సాపూర్ (NS) & తణుకు (TNKU) వద్ద FOBలు, COPలకు మరమ్మతులు. **టెండరు విలువ:** రూ. 15945386/- **బయానా:** రూ. 229700/- **పూర్తిచేయు కాలం:** 12 (పన్నెండు) నెలలు, **ముగింపు తేది:** 16.08.2023

కాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదికి ముందు వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించవల్సిందిగా సూచించబడుతున్నారు.
**డివిజినల్ రైల్వే మేనేజర్(వర్క్స్), విజయవాడ**

**టెండరు ప్రకటన నం.C/E.221/ELS/ RC/369/23-24/12 తేది:02-08-2023** PUB/0867

దిగువ పనుల కొరకు దిగువ సంతకందారుచే అనుభవంగల కాంట్రాక్టర్ల నుండి ఇ-టెండర్లు కోరబడుచున్నవి

**క్ర.సం.01 టెండరు నం. & తేది:** C/E.221/ ELS/LGD/RC/369, తేది: 02-08-2023. **పని వివరణ:** TBU/PBO టైప్ బ్రేక్ రిగ్గింగ్ నుండి కన్వెన్షనల్ బ్రేక్ రిగ్గింగ్‌కు WAG9 లోకోమోటివ్స్ యొక్క బ్రేక్ రిగ్గింగ్ మార్పుచేయుట-Qty. 06 లోకో సెట్లు. **సుమారు విలువ:** రూ. 1,07,56,735.51. **బిడ్ సెక్యూరిటీ:** రూ. 2,03,800, **టెండరు ఫారం ధర:** రూ. లేదు. **కాంట్రాక్ట్ వ్యవధి:** 06 నెలలు, **ముగింపు & తెరుచు తేది &సమయం:** 31-08-2023న 15.00గం. & 31-08-2023న 15.15గం.

ఆఫర్ చెల్లుబాటు: టెండరు తెరుచు తేదీ నుండి 63 రోజులు.
టెండరు డాక్యుమెంట్ దాఖలు: http://www.ireps.gov.in
**సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్,**
**A1212 ELS, లాలాగూడ, సికింద్రాబాద్**

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి**

## కాచవరం సప్లై ఛానల్ ను పరిశీలించిన టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట ఆగస్ట్ 3 ప్రజాపాలన ప్రతినిధి: మండ లంలోని 7 వేల ఎకరాల మాగాని భూములకు ,మరి యు సాగునీటి చెరువులకు నీటిని అందించే కాచవ రం సప్లై ఛానల్పై ఆయా గ్రామాల రైతులు, తెలుగుదే శం పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరి శీలించారుఇటీవలన కురిసిన భారీ వర్షాలకు, పాలేరు పొంగి కాచవరం కెనాల్ పైన నీరు పారి అనేక చోట్ల గండ్లు పడి సాగునీరు కాలువలలో పారనందున, మ రియు లాకుల కు అడ్డుగా తూట కాడ, ఇసుక మేట వేసి నీరు పారుటకు అడ్డుగా ఉన్నందున, జగ్గయ్యపే ట, షేర్ మహమ్మద్ పేట, అనుమంచిపల్లి, తక్కెళ్ళ పాడు, గరికపాడు, బలుసుపాడు, రామచంద్రుని పేట, తదితర గ్రామ రైతులు వేసిన నాట్లు, వేయవలసిన వరి నారు, కాపాడుకోవడానికి సాగునీరు అందక ఇ బ్బందులు పడుతున్న రైతులు కలిసి అధికారులకు, అధికార పార్టీ నాయకులకు, తమ గోడును ఎన్నిసా ర్లు చెప్పినను పొంతన లేని సమాధానంతో కాల్వపై గండ్లు పూడ్చ కుండా, కాలయాపనతో చేస్తున్నారు. రైతులు నష్టపోతున్న విషయాన్ని గ్రహించిన శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్వయంగా ఆ గ్రామాల తె లుగుదేశం పార్టీ నాయకులైన తక్కెళ్ళపాడు సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు, కాచవరం కెనాల్ మాజీ చైర్మన్ యానాల గోపీచంద్, గ్రామ రైతులతో మాట్లాడి జెసిబిలను తీసుకుని , కాలువల పైకి వెళ్లి గండ్లు పూడ్చుచూ, లాకులు వద్ద మేటవేసిన తూట కాడ, ఇసుకను రైతులే స్వచ్ఛందంగా ఎంతో ప్రయాసలతో అడ్డంకులను తొలగించుకోవటాన్ని చూసిన తాత య్య వారిని అభినందించారు.ఈ సందర్భంగా తా తయ్య మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతులను మోస గిస్తూ కల్లబొల్లి మాటలతో కాలయాపన చేయటం త ప్ప ప్రభుత్వం వల్ల రైతుకు వనగోరేది ఏమీ లేదన్నా రు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అ ధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు ఆయా గ్రా మాల రైతులు పాల్గొన్నారు

## నకిలీ టీ పౌడర్ సీజ్

**విజిలెన్స్, హిందుస్థాన్ యూనిలీవర్ లీగల్ టీం వారి ఆధ్వర్యంలో దాడులు**




పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 3. (ప్రజాపాలన ప్రతినిధి)పట్టణం పరిధిలోనే నకిలీ టీ పౌడర్? దందా.. ఇష్టమొచ్చిన రంగులు కలుపుతూ తయారు చేస్తున్న వైనంఉదయం లేవగానే ఛాయ్ కావలి అంటారు . ఆ చాయ్ పత్తి నకిలీ ఛాయ్ పత్తి అని తెలియదు . ఈ ఛాయ్ పత్తి కారణంగా ఆరోగ్యం పాడవుతుంది. అయితే ఈ నకిలీ టీ పౌడర్? సత్తెనపల్లి నరసరావుపేట పరిసర ప్రాంతాల్లోనే అమ్మకాలు జోరుగా నిర్వహిస్తున్నారు.ఉదయం లేవగానే ఛాయ్ కావలి అంటారు . ఆ చాయ్ పత్తి నకిలీ ఛాయ్ పత్తి అని తెలియదు . ఈ ఛాయ్ పత్తి కారణంగా ఆరోగ్యం పాడవుతుంది. అయితే ఈ నకిలీ టీ పౌడర్ సత్తెనపల్లి నరసరావుపేట పరిసర ప్రాంతాల్లోనే అమ్మకాలు చేస్తుండటం గమనార్హం. కంపెనీ బ్రాండ్లు నకిలి వి గుట్టుచప్పుడు టీ పౌడర్ దందా జోరుగా కొనసాగిస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా గత నాలుగేళ్లుగా నకిలీ టీ పొడి అమ్మకాలు ఆరోపణలు ఉన్నాయి. ఇష్టమొచ్చిన రంగులను కలుపుతూ ప్రజలకు హాని కలిగించే టీ పొడిని బ్రాండెడ్ వాటినీ మార్కెట్ లో తక్కువ దారకు అమ్మకాలు చేసి ప్రజలు ప్రాణాలు తో చాలగటం అదే వారిని శిక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు కనీసం షాపులపై తనిఖీలు లేకపోవడంతో నకిలీ రాయుళ్ల వ్యవహారం గుట్టు చప్పుడు కాకుండా జరుగుతుంది పల్నాడు జిల్లా కేంద్రమైన అధికారులు మాత్రం తనిఖీలు చేయడంలో విఫలమయ్యారు. సత్తనపల్లి నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో టీ పొడి, కల్తీ నూనెలతో ప్రజలు అల్లాడుతున్న జిల్లా స్థాయి ఇన్స్పెక్టర్ మాత్రం మామూళ్ల మత్తులో నాకేమీ తెలియదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడు. షాపుకు కొక రేటు చొప్పున తనిఖీలు పేరుతో డబ్బులు వసూలు చేస్తూ నకిలీలకు కొంతమంది అధికారులు అండగా ఉన్నారు ఇప్పటికైనా నకిలీ వారి ఆట కట్టించి ప్రజల ఆరోగ్యం కాపాడాలని కోరుతున్నాను.

## కక్ష సాధింపుతోనే కౌన్సిలర్ సస్పెన్షన్..



నరసాపురం, ఆగస్టు 3 (ప్రజాపాలన ప్రతినిధి) :తన వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడం లేదని కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించినందుకు కక్ష సాధింపు చర్యగానే తమ పార్టీకి చెందిన 22వ వార్డు కౌన్సిలర్ భారతి సురేష్ ను మునిసిపల్ సమావేశాల నుండి సస్పెండ్ చేశారని జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ విమర్శించారు. మున్సిపల్ సమావేశాల నుండి తమ పార్టీ కౌన్సిలర్ భారతి సురేష్ ను అక్రమంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ గత రెండేళ్లుగా మునిసిపల్ సమావేశాలలో అధికార పార్టీ కౌన్సిలర్లు మైకులు విసరడం, దుర్భాషలాడటం చేసినా ఎవరిని సస్పెండ్ చెయ్యలేదని కానీ ఎస్టీ మాజిక వర్గానికి చెందిన తమ పార్టీ కౌన్సిలర్ భారతి సురేష్ తన వార్డులో ఏ విధమైన అభివృధి పనులు చేపట్టడం లేదని ప్రశ్నించిన కారణంగా వైసిపి పాలకులు అధికారమదంతో అతనిని సస్పెండ్ చేయడం దుర్మార్గ చర్యని మండిపడ్డారు. ఇది కేవలం కక్ష్యసాధింపు చర్యని తక్షణమే ఈ సస్పెన్షన్ ను రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని దీనిపై న్యాయపరంగా కూడా ముందుకు వెళ్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భారతి సురేష్, తోట అరుణ, కొప్పాడి కృష్ణవేణి, బొమ్మిడి సూర్యకుమారి, పార్టీ నాయకులు వాతాడి కనకరాజు, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, ఆకుల వెంకటస్వామి, గంటా కృష్ణ, కొల్లాటి గోపికృష్ణ, నిప్పులేటి తారకరామారావు, గుబ్బల మార్రాజు, తోట నాని, సముద్రాల సత్యవాణి, వలవల సావిత్రి, వాతాడి రమేష్, పోలిశెట్టి సాంబ, అందే దొరబాబు, గణేశ్న శ్రీరామ్, బొక్కా చంటి, గ్రంధి నాని పలువురు నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## పెద్దదిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి అండగా లిచిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ ఆగస్ట్ 3 ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని లింగాలపాడు గ్రామంలో నిడుముక్కల శ్రీనివాస రావు (38) బుధవారం వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందారు. విషయం తెలు సుకున్న శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గురువారం లింగాలపాడు గ్రామానికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమా లలు వేసి నివాళులు అర్పించారు అనంతరం తండ్రి భౌతికకాయం పక్కన బిక్కుబిక్కుమంటూఇద్దరు చి న్నారులు ఏడుస్తుండడాన్ని గమనించిన ఆయన వా రిని దగ్గర తీసుకొని ఓదార్చారు. కుటుంబ పెద్దదిక్కు ను కోల్పోయి కష్టాల్లో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉ ంటానని హామీ ఇచ్చారు. తక్షణ సాయంగా కుటుం బానికి రూ.1 లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అం దజేస్తామని తెలిపారు. అనంతరం చిన్నారుల భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి చదువుల భారా న్ని.. భవిష్యత్తును తానే చూసుకుంటానని హామీ ఇ వ్వటంతో అక్కడున్న గ్రామస్తులంతా ధన్యవాదాలు తెలిపారు రాజకీయాల్లో ఎంతోమందిని చూశామని, చనిపోతే వచ్చి దండ వేసి వెళ్లిపోయే వారే కానీ. ఆ కుటుంబ స్థితిగతులనుతండ్రిని కోల్పోయిన చిన్నారు లను దృష్టిలో ఉంచుకొని ఆ కుటుంబానికి పెద్దదిక్కు గాదేవుడిలా సహాయం అందించిన.ఎమ్మెల్సీ ఇ లాం టి వ్యక్తులు అరుదుగా ఉంటారని గ్రామస్థులు తెలిపా రు

## కంచల గ్రామానికి వెంటనే రోడ్డును పునరుద్ధరించాలి

**మాజీ ఎమ్మెల్యేతంగిరాల సౌమ్య**



నందిగామ ఆగస్ట్ 3 ప్రజాపాలన ప్రతినిధి మండలప రిధిలో కంచల గ్రామం నందు గురువారం స్థానిక తె దేపా నేతలతో కలిసి ఇటీవల వరద ముంపుకు పూ ర్తిగా ధ్వంసమైన రోడ్డును మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పరిశీలించారుచుట్టుపక్కల గ్రామా లకు అనుసంధానంగా ఉండే కంచల గ్రామ రోడ్డు పూ ర్తిగా ధ్వంసమైన ఇప్పటికీ పాలకులలో చలనం లేద న్నారునిత్యం ఈ రహదారి గుండా వందలాదిమంది రైతు కూలీలు,విద్యార్థులు మరియు జీవనోపాధి కో సం స్థానిక ప్రజానీకం ప్రయాణం చేస్తుంటారుఅనుకోని ఈ అకాల వర్షాలు వరదల వలన రైతాంగం కంట క న్నీరే మిగిలింది. వరి నారుమళ్లు పూర్తిగా పాడైపో యాయి పంట పెట్టుబడులు మొత్తం ఈ వరదలతో తూడిచి పెట్టుకుని పోయాయిరాష్ట్ర ప్రభుత్వం వెంట నే స్పందించి రైతులను ఆదుకోవాలి, అనునిత్యం అ నేక గ్రామాలను అనుసంధానం చేస్తూ రద్దీగా ఉండే కంచల గ్రామ రోడ్డును తక్షణమే పునరుద్ధరించాలని మేము డిమాండ్ చేశారు.

## రైతు ప్రతినిధి రామును సత్కరించిన మాజీ ఎమ్మెల్యే నెహ్రూ



గోకవరం ఆగస్ట 3 ప్రజాపాలన: తెదేపా రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గోకవరం క్లస్టర్ 2 ఇంచార్జ్ ఉంగరాల రాముని తంటికొండ గ్రామంలో గురువారం ఘనంగా సత్కరించిన తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ తెదేపా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గృహ సాధికారిక కమిటీలను నియమించడం జరుగుతుందని రాము తన క్లస్టర్ లో గృహ సాధికారిక కమిటీలను పూర్తిచేసి జగ్గంపేట నియోజవర్గంలోనే రెండో స్థానంలో నిలిచారని అదేవిధంగా గోకవరంలో ప్రథమ స్థానంలో ఉన్నారని తెలిపారు. రాముకు దీర్ఘకాలిక రాజకీయ అనుభవం ఉందని, ప్రజా సమస్యలపై ధైర్యంగా సూటిగా పోరాడే తత్వం రాముకు సొంతమని నెహ్రూ అన్నారు.తెదేపా విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాముకి ఇది చిరు సత్కారం మాత్రమేనని రాబోవు రోజుల్లో ఉన్నత సత్కారాలను అందుకుని గొప్ప పదవులను పొందే అర్హత రాముకు ఉందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ,మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో లాభసాటి పంట దిగుబడి: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, ఆగష్టు 03, ప్రజాపాలన : తక్కువ పెట్టుబడితో లాభసాటి అయిన పంట దిగుబడి ప్రకృతి వ్యవసాయం ద్వారా సాధ్యపడుతుందని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాల మండలం తోటవారిపాలెం పంచాయితీ పరిధిలో, రంగినేని ప్రవీణ్ కుమార్ అనే రైతు, ప్రకృతి వ్యవసాయం ద్వారా, కూరగాయలు సాగు చేస్తున్న పొలాలను, చైర్మన్ రమణారెడ్డి అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రమణా రెడ్డి మాట్లాడుతూ, రైతు ప్రవీణ్ కేవలం జీవామృతం ద్వారా పండిస్తున్నారన్నారు. దీనిని ఆవు పేడ, ఆవు మూత్రం, కొంచెం శనగపిండి, కొంచెం బెల్లం నీటిలో కలిపి, ఐదు రోజులు నానబెడితే, జీవామృతం తయారవుతుందని, ఆ జీవామృతాన్ని స్ప్రే చేయాలన్నారు. ఈ పద్ధతిలో ఎలాంటి రసాయన ఎరువులు, ఎలాంటి మందులు వాడకుండా, తక్కువ ఖర్చుతో నాణ్యమైన కూరగాయలు పండించవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా, పండించిన కూరగాయలు మంచి ధరకు అమ్ముడు పోతున్నాయని, కనుక మండలంలో ఉన్న రైతులు ఈ విధంగా కూరగాయలు,ఆకు కూరలు పండించాలని, తద్వారా తక్కువపెట్టుబడితో, అధిక లాభాలు పొందవచ్చని సూచిం చారు. కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డితో పాటు, మండల ప్రకృతి వ్యవసాయ ఎల్.ఐ. శ్రీనివాసరెడ్డి, తోటవారిపాలెం యూనిట్ ఎల్.సి.పి.ఆర్.లు స్వరూప, శిరీష, కవిత, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమంతో పాటు ప్రజారోగ్యం కూడా వైసిపి లక్ష్యమే: మాజీ సర్పంచ్, ఏకేపి కన్వీ నర్ జె.వి.రామారావు



వేటపాలెం, ఆగష్టు 03, ప్రజాపాలన : ప్రజా సంక్షేమంతో పాటు ప్రజారోగ్యం పట్ల కూడా, ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, వారి ఆశయాల సాధనకు అనుగుణంగా, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ లు చేస్తున్న విశేష కృషి ప్రశంసనీయమని, అక్కాయిపాలెం మాజీ సర్పంచ్, ఏకేపీ కన్వీనర్ జంగిలి వెంకట రామారావు అన్నారు. వేటపాలెం మండలం, అక్కాయిపాలెం గ్రామ సచివాలయ పరిధిలోని, ఎస్.టి.కాలనీ అంగన్వాడి సెంటర్ కోడ్ నెంబర్ 317 లో, నిర్వహించిన వై.ఎస్.ఆర్. సంపూ ర్ణ పోషణ, టి. హెచ్.ఆర్ పంపిణీ కార్యక్రమానికి, మాజీ సర్పంచ్ రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బియ్యం, కంది పప్పు, నూనె, గుడ్లు, తదితర ఆరు రకాల పోషకాలు ఉన్న వై.ఎస్.ఆర్.కిట్లను, గర్భవతులకు, బాలింతలకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, చీరాల ఎమ్మెల్యే బలరామ్ ఆదేశానుసారం, వైసిపి చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్ సూచనల మేరకు, ప్రజారోగ్యమే లక్ష్యం గా, సంపూర్ణ పోషణ పంపిణీ కార్యక్రమం నిర్వహించామని, మాజీ సర్పంచ్ రామారావు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఎ.కె.పి. కన్వీనర్ జంగిలి వెంకట రామారావుతో పాటు, మహిళా కానిస్టేబుల్ అనిత, ఎన్.జి.ఓ.డేవిడ్ రాజు, అంగన్వాడి టీచర్ దివ్య కుమారి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు రోటరీ ఆర్థిక చేయూత



చీరాల, ఆగష్టు 03, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, రోటరీ సామాజిక భవనం నందు, రోటరీ సభ్యులు పేద విద్యార్థు లకు వారి ఫీజుల నిమిత్తం, ఆర్థిక చేయూతను అందించారు. జూనియర్ ఇంటర్ చదివే ఫజల్లుద్దిన్ అనే విద్యార్థికి డా.బాబూరావు, డా.కొండలరావు, ఇన్నర్ వీల్ సభ్యులు సంయుక్తంగా, ఫీజు నిమిత్తం రూ. 10వేలు, ఎం.ఎస్సీ నర్సింగ్ చదివే దేవాంగపురి కి చెందిన పేద విద్యార్థి బండారు జగదీష్ బాబు కి, ఫీజు నిమిత్తం ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్, రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కృషి, పట్టుదలతో కష్టపడి, విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు, సెక్రటరీ చీరాల కృష్ణమూర్తి, కోశాధికారి పోలుదాసు రామకృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ డి.వి.సురేష్, హరి నారాయణ, పార్వతి, సుభాషిణి, గుర్రం రాఘవరావు, జి.వై.ప్రసాద్, రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితాంతం రుణపడి ఉంటామయ్యా..

### ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్‌లకు కృత జ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



వేటపాలెం, ఆగస్ట్ 03, ప్రజాపాలన : వేటపాలెం మండలం దేశాయి పేట గ్రామంలో నివేశన స్థలాల పై, ఈ రోజు హైకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా లే అవుట్ స్థలంలో, సంబంధిత 107 మంది లబ్ధిదారులు కలిసి, ఆనందోత్సాహాల మధ్య, బాణ సంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. 2003 నుండి గత 20 సంవత్సరాలుగా, తీరని కలగా మిగిలిపోయిన ఈ నివేశన స్థల పట్టాల పంపిణీ, ఈరోజు హైకోర్టు తీర్పుతో క్లియరెన్స్ రావడం, స్థానిక శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ ల పర్య వేక్షణలో, సంబంధిత అధికారులతో మాట్లాడి, స్థలానికి సంబంధించి హైకోర్టుకు, ఎమ్మె ల్యే స్వయంగా వెళ్లి, కేసుకు సంబంధించిన వివరాల ను సమర్పించి, పర్యవేక్షించటంతో, కేసును హైకోర్టు వారు కొట్టి వేయడం జరిగిందన్నారు. ఈ స్థలానికి సంబంధించి, మాజీ శాసనసభ్యులు ఆమంచికృష్ణమోహన్ స్థలంలోకి వచ్చి ఇక్కడ సొన ఉందని, దీనికి సంబంధించిన పట్టాలు ఇవ్వటానికి వీలు లేదని,వారి అనుచరులతో హైకో ర్టును ఆశ్రయించగా, హైకోర్ట్ ఆ కేసును కొట్టివేయడం ఆనందంగా ఉందని, లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మేమందరం జీవితాంతం కరణం బలరామకృష్ణమూర్తికి, కరణం వెంకటేష్ లకి, రుణపడి ఉంటామని, కృతజ్ఞతలు తెల్పుతూ, లబ్ధిదారులందరూ ఆనందోత్సవాలతో వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్టా గంగయ్య, మాజీ సర్పంచి లేళ్ళ శ్రీధర్, కర్ణా లక్షారావు, గుత్తి విశ్వేశ్వరరావు, కాగిత ఆనందరావు, బొనిగల ఇంతులు, పృథ్వీచంద్రమోహన్, బొడ్డు సుబ్బారావు, కర్ణా ప్రసా ద్, పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో రైతులు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు - మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు పడుతున్న కష్టలు అని ఇన్ని కావాని పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు, పండించిన పంటను దిగుమతి చేసుకుని డబ్బును సకాలంలో చెల్లించారు. గత 10రోజల క్రితం పంటపోలాలో వర్షాపు నీరు చేరి పంటపోతున్న కనీసం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని రైతులను పర్మామర్శించిన దాకలలు లేవు, నష్టపోయిన రైతుకు పరిహారం చెల్లించడానికి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకునన& సంఘటనలు లేక రైతులు వైకాపా ఉండగా వ్యవసాయ్యం దండగా అనే విధంగా రైతు పరిస్థితి ఉందని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గత 8రోజుల క్రితం గుడివాడ నియోజకవర్గంలో 45వేల ఏకరాలు నీటీలో మునిగిపోయన్నారు. దీనికి ప్రధాన కారణం ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల పనితీరు దారుణంగా ఉందని, పట్టించుకోవలసిని జిల్లా కలెక్టర్ పట్టించుకోకపోవడం వల్లే రైతులకు ఇంత నష్టం జరిగిందన్నారు. కాల్వలు, కేనాల్స్‌ను వేసవిలోనే మరమ్మతులు చేయాలని కానీ నేటి వరకు టెండర్లు తుది దశకు కూడ రాలేదన్నారు. గతంలో రైతులు ఇబ్బందులు పడకుండా నీటి సంఘలు ఉండేవని వాటిని ఈ ప్రభుత్వం నీటి సంఘలు లేకండ చేసిందన్నారు. ఈ నెల 15లోపు టెండర్లు పుర్తిచేయాలని కలెక్టర్ చెప్పాడం హాస్యస్పందంగా ఉందన్నారు. నీటిలో మునిగిపోయి నష్టపోయిన రైతులు ఆదుకోకుండ ఉండడం దారుణమన్నారు. అధికారులు అధికారపార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తే, ఇబ్బందులు పడేది అధికారులే అనే సంగతి గుర్తు పెట్టుకోవలని చూచించారు. టిడిపి అధ్వర్యంలో నియోజకవర్గంలో ఇటీవల కొన్ని కాల్వలను, ఇరిగేషన్ డ్రైనేజీలను బాగుచేయడం జరిగిందని, వీటికి కూడ బిల్లు చేసుకోవలని కొంతమంది అధికారపార్టీ నాయకులు అధికారులతో కలసి బిల్లు చేసుకుంటే సహించేది లేదని హెచ్చారించారు. 5రోజులో నష్టపోయిన రైతుకు వెంటనే రూ. 15వేలు నష్టపరిహారం ఇవ్వాలని లేనిపక్షంలో గుడివాడ నియోజవర్గంలోని రైతులతో కలసి, ఆర్‌డివో, కలెక్టర్ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాలా రాంబాబు, వాసే మురళీ, జిల్లా ఉపాధ్యక్షుడు యలమంచిలి సతీష్, మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు పోలాసీ ఉమా, నాయకులు సయ్యద్ జబీన్, శొంఠి రామకృష్ణ, కంచర్ల సుధాకర్, దారపురెడ్డి శేషు, రెడ్డి అప్పారావు, మజ్జాడ నాగరాజు, రామదేని వేణు, తదితరులు పాల్గొన్నారు.

## పంట పోలాలో వేసిన 4 అడుగుల మేరకు వేయడం వల్లే జగనన్న ఇల్లు నిర్మిస్తున్నారు

### వైకాపా రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్



గుడివాడ : జగనన్న ఇల్లు నిర్మించేందుకు 2సం॥ల క్రితం 170 ఏకారాలు ఎక్వరీ చేసి 7వేల మందికి ఇల్లు నిర్మించుకునేందుకు పట్టాలు ఇస్తే ఇప్పటికే సుమారు 3వేల మంది ఇల్లు నిర్మించుకుంటే కనబడలేదని లేని పోని విమర్శలతో టిడిపి ఇన్‌చార్జి జగనన్న ఇల్ల లబ్ధిదారులను తపు దోవ పట్టించేల మాట్లాడం అయన అవివేకానికి నిదర్శనమాని వైసీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలోని వైసీపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు గొర్ల శ్రీను, మాట్టా జాన్‌విక్టర్‌లతో కలసి దుక్కిపాటి మాట్లాడుతూ కొడాలి నాని ముందు చూసు వల్లే జగనన్న కాలనీలో 7వేల మందికి ఇల్లు నిర్మించుకునేందుకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. 2సం॥ల క్రితం పోలాలను కోనుగోలు చేసి నల్లరేగడ మట్టితో 4అడుగులు ఫిలింగ్ చేస్తే అక్కడ 3వేల మంది ఇల్లు నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఇపుడు టిడిపి నాయకులు కావాలని ప్రజలను తప్పుదోవ పట్టించేలా మట్టి దోపిడి జరిగిందని చెప్పాడం హాస్యస్పందంగా ఉందన్నారు. మీరు వదలి వేసిన టిడ్కో ఇల్లను మేము పూర్తిచేసి 8912 మందికి అందజేస్తే సిగ్గులేకుండ టిడిపి నాయకులు మాట్లాడడం దారుణమన్నారు. టిడ్కో గృహల వద్ద 4కోట్లు ఖర్చుపెట్టి జిఎస్‌టి సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందన్నారు. 800 కోట్లతో టిడ్కో గృహల నుండి వచ్చే మురుగునీరును శుద్ధి కార్మగారం నిర్మించడం, విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు, ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మిసే టిడిపి నాయకులకు కనబడలేదన్నారు. టిడిపి నాయకులు ఎన్ని అసత్య పచారలు చేసిన 5వ సారి కొడాలి నానిని ప్రజలు గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నరని గుర్తుపెట్టుకోవాలని చూచిచారు. ఈ సమావేశంలో నాయకులు చింతల భాస్కర్, తోట నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి శ్రేయసే వైకాపా లక్ష్యం: వైసీపీ పట్టణాధ్యక్షుడు గొర్ల



గుడివాడ : కడుపులో ఉన్న శిశువు మొదలుకొని పండు ముసలి వరకు ప్రతి ఒక్కరి శ్రేయసుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిదని వైసీపీ పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. గురువారం స్థానిక స్లేడర్‌పేటలోని అరోగ్య కేంద్రంలో వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లలు పంపిణీ కార్యక్రమాన్ని గొర్ల శ్రీను ప్రారంభించి, కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య విషయంలో చోటు చేసుకున్న విప్లవాత్మకమైన మార్పులను జాతీ ఆరోగ్య సంస్థలే కొనియాడుతున్నాయన్నారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న పథకాలు ఎనలేనివన్నారు కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతల భాస్కరరావు, ఐసిడిఎస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నేతలు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై సమావేశావుతాం: పైల బోస్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరంలో కాకినాడ పార్లమెంట్ అధికార ప్రతినిధి పైల సుభాష్ చంద్రబోస్ నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం అవలంబిస్తున్న తీరుపై నిప్పులు చెరిగారు. పార్టీ ఆవిర్భావం నుండి కొనసాగుతూ అహర్నిశలు కష్టపడుతున్న తమని సంప్రదించకుండా నియోజకవర్గ ఇంచార్జితో పాటు పలువురు పార్టీ శ్రేణులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఏలేశ్వరం నగర పంచాయతీలో కొంతమంది ఏ పార్టీ అధికారంలో వస్తాదో ఆ పార్టీలోకి వచ్చే కొంతమంది స్వార్ధరాజకీయ నాయకులని,స్థానిక నేతలతో సంప్రదించకుండా జాయిన్ చేసికుంటారన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంపై రాష్ట్ర నాయకులు యనమల రామకృష్ణుడు, చినరాజప్ప,జ్యోతుల నెహ్రూ తో పాటు పలువురిని సంప్రదించి పార్టీ అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకు వెళతామని తెలిపారు. తెలుగుదేశం దేశం పార్టీ అధికారంలో రావడానికి అహర్నిశలు కష్టపడతామని కానీ అవకాశవాద నాయకులని జాయిన్ చేసికుంటే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కౌన్సిలర్లు రాయుడు చిన్నా,రొట్టా వీర్రాజు,నాయకులు చింతల పాండవులు,సిడగం కన్నా సతేటి రాజు, గోపాలపురపు శ్రీను, ముత్య అప్పలరాజు, పొన్నాడ వెంకటలక్ష్మి, అధిక సంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు ఆగస్ట్ 3 ప్రజాపాలన ప్రతినిధి:మండలప రిధిలోని అల్లూరు గ్రామంలో "గడపగడపకు –మన ప్ర భుత్వం" కార్యక్రమంలో భాగంగా గురువారంశాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గ డపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల ను వివరిస్తూ – ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణ పేదలకు సైతం మేలు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని, అన్ని వర్గాల ..అన్ని రంగాల ప్రజలకు మంచి చేయాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. కుల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రా మాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తూ వారి జీవి తాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నారని తెలి పారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాన్యుల పార్టీ అని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను రా జ్యాధికారంలో భాగం చేస్తూ 70% శాతానికి పైగా వా రికి మంత్రి పదవులు కేటాయిస్తూ ఉప ముఖ్య మం త్రులుగా కూడా చేసిన ఘనత వైయస్ జగన్ మోహ న్ రెడ్డికే దక్కిందన్నారు నా ఎస్సీ.. నా ఎస్టీ నా బీసీ నా మైనారిటీలు అంటూ మాట్లాడే ముఖ్యమంత్రికి వారంతా అండగా ఉన్నారని గుర్తు చేశారు రానున్న ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలంతా వైయస్ జ గన్ వెంటే ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థా నిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రె స్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీ ర్లు ,తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు పంపిణీ



జగ్గయ్యపేట ఆగస్టు 3 ప్రజా పాలన ప్రతినిధిప్రభుత్వ విప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను జన్మది నం సందర్భంగా సామినేని విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మంది పేద విద్యార్థులకు ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ,ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను వారి సతీమణి విమలభాను ఫౌండేషన్ చైర్మన్ విమలభాను, వారి తనయులు ని యోజకవర్గ యువనాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు,కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మ విద్యార్థులకు బస్సు పాసులు అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ పిల్లలను చదివించుకునే తల్లిదండ్రులకు ఆర్థిక భారం పడవద్దని ఉద్దే శంతో జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి బస్ ప్రయాణం చేస్తూ స్కూల్స్ కు వె ళ్ళే పేద విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందివ్వడం జరిగిందని అన్నారు. అలానే స్థానిక బాలికల పాఠశాల నందు చదువుకునే విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు అందివ్వడం జరిగింది అని తెలిపారు.

## డబుల్ ఇస్మార్ట్ కోసం

## సంజయ్ దత్ భారీ రెమ్యునరేషన్!




డబుల్ ఇస్మార్ట్ చిత్రంలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నట్లు టీమ్ ఇప్పటికే ప్రకటించింది. ఇస్మార్ట్ శంకర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ పోతినేని మరియు పూరి జగన్నాధ్ కలయికలో వస్తున్న డబుల్ ఇస్మార్ట్ క్రేజీ ప్రాజెక్ట్. ఈ సినిమా కోసం సంజయ్ దత్ 15 కోట్ల భారీ రెమ్యూనరేషన్ తీసుకున్నట్లు తెలుస్తోంది. 60 రోజుల కాల్షీట్లు అందించిన ఈ సినిమాలో సంజయ్ దత్ పూర్తి నిడివి పాత్రలో కనిపించనున్నాడు. సంజయ్ దత్ పాత్రకు సరైన ఎంపిక అని మరియు అతను యాక్షన్ ఎంటర్టైనర్‌కు గొప్ప విలువను జోడించగలడని మేకర్స్ భావిస్తున్నారు. ఇటీవలే చిత్ర బృందం ముంబైలో తొలి షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. తదుపరి షెడ్యూల్ త్వరలో ఫారిన్ లొకేషన్‌లో ప్రారంభం కానుంది. పాన్ ఇండియన్ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాధ్ మరియు ఛార్మి కౌర్ నిర్మిస్తున్నారు. విషు రెడ్డి సీఈవో. ఈ హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ కోసం హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ జియాని జియానెల్లి పనిచేస్తున్నారు. ఈ చిత్రం మార్చి 8, 2024న విడుదల కానుంది.

## వారసుడు 2024 లో వేగం పెంచాడే!



చియాన్ విక్రమ్ వారసుడు ధృవ్ ఇంత కాలం సైలెంట్ గా ఉన్న ఒక్కసారిగా స్పీడప్ అవుతున్నట్లే కనిపిస్తుంది. 'ఆదిత్య వర్మ' తర్వాత ఎలాంటి సినిమా చేయాలని కొంత డైలమా లో గ్యాప్ తీసుకున్నా! ఈసారి హిట్ కంటెంట్ తోనే రావాలని బలమైన నిర్ణయంతో ముందుకు కదులుతున్నట్లు కనిపిస్తోంది. దీనిలో భాగంగా 2024 లో ఏకండా రెండు సినిమాలు లాక్ చేసినట్లు తెలుస్తోంది. రెండవ ప్రయత్నంగా ఇప్పటికే బయోపిక్ స్టోరీని లాక్ చేసిన సంగతి తెలిసిందే. కబడ్డీ ప్లేయర్..అర్జున్ అవార్డు గ్రహీత మానతీ గణేషన్ జీవితం ఆధారంగా స్టార్ డైరెక్టర్ సెల్వరాజ్ తో ఓ సినిమా చేస్తున్నాడు. గత కొన్ని నెలలు గా ధృవ్ ఆ పాత్రకి సంబంధించి శిక్షణ పొందుతున్నాడు. నిష్ణాతుల సమక్షంలో ధృవ్ కబడ్డీ లో తర్ఫీదు పొందుతు న్నాడు. శరీరాకృతిలో భారీ మార్పులే చేస్తున్నాడు. అవసరమైన వర్కౌట్లు చేస్తూ కొన్ని నెలలుగా బిజీగానే గడుపుతున్నట్లు తెలుస్తోంది. భారీ హిట్ తోనే ఇండస్ట్రీని షేక్ చేయాలన్నా ఆలోచనతో ధృవ్ కనిపిస్తున్నాడు. ఓరకంగా ధృవ్ చాలా లక్కీ అని చెప్పాలి. కెరీర్ ఆరంభంలోనే బయోపిక్ లో నటించే అరుదైన ఛాన్స్ అందుకున్నాడు. బయోపిక్ లకు బాలీవుడ్ కేరాఫ్ అడ్రస్ గా ఉండేది. ఇప్పుడిప్పుడే ఆ ట్రెండ్ సౌత్ కి అలవాటవుతుంది. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ నెలలోనే సినిమా ప్రారంభించనున్నట్లు సమాచారం. ఇక మానతి గణేషన్ చిత్ర దర్శకుడుకి బంధువు కావడం విశేషం. ఎప్పటి నుంచో ఆయన బయోపిక్ ని తెరకెక్కించాలనుకుంటున్నారు. ఆ కోరిక ఇప్పుడు తీరబోతుంది. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ నిర్మిస్తుండటం విశేషం. ఈ సినిమాతో పాటు ధృవ్ తాజాగా మరో సినిమాకి కూడా కమిట్ అయినట్లు తెలుస్తోంది. గణేష్ .కె. బాబు అనే కొత్త దర్శకుడితోనూ ఓ సినిమాకి కమిట్ అయ్యాడు. సినిమా స్టోరీ ఏంటి ఎప్పుడు ప్రారంభం అవుతుంది అన్న వివరాలు ఇంకా బయటకు రాలేదు.


## 'గేమ్ ఛేంజర్' రిలీజ్ డేట్ టార్గెట్



తమిళ దిగ్గజ దర్శకుడు శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోషల్ మెసేజ్‌కు భారీ కమర్షియల్ హంగులను జోడించి సినిమాలను తీర్చిదిద్దుతారు. ఎక్కడా రాజీ పడకుండా లార్జన్ దేన్ లైఫ్ అన్నట్టుగా సినిమా చూపిస్తుంటారు. ఆయితే గత కొంతకాలంగా భారీ హిట్‌లను అందుకోలేకపోయిన ఆయన.. ప్రస్తుతం కమల్ హాసన్‌తో 'భారతీయుడు 2', రామ్‌చరణ్‌తో 'గేమ్ ఛేంజర్'పైనే ఆశలు పెట్టుకున్నారు. సినీ ప్రియులు కూడా ఈ రెండు చిత్రాల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఈ రెండింటిలో 'గేమ్ ఛేంజర్' సినిమా రిలీజ్ డేట్‌పై ఇప్పటికీ ఓ క్లారిటీ రాలేదు. అదుగో సినిమా వచ్చేస్తుంది. ఇదిగో సినిమా వచ్చేస్తుందంటూ మూవీ మేకర్స్ ఊరిస్తున్నారే తప్ప సరైన డేట్‌ను చెప్పట్లేదు. ఆ మధ్యలో వచ్చే ఏడాది సంక్రాంతికి లేదా ఆ తర్వాత వేసవికి రిలీజ్ అవుతుందనే ప్రచారం కూడా సాదింది. కానీ దీనిపై ఓ క్లారిటీ రాలేదు. వాస్తవానికి ఈ చిత్రం ఇప్పటికే చిత్రీకరణ పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయిపోయేది. కాకపోతే మధ్యలో ఆగిపోయిన 'భారతీయుడు 2' మళ్లీ శంకర్ లైనప్‌లోకి ఎంట్రీ ఇచ్చేసరికి అన్నీ మారిపోయాయి. 'గేమ్ ఛేంజర్' షూటింగ్ షెడ్యూల్స్ పోస్ట్ పోన్ అయిపోయాయి. శంకర్ రెండు చిత్రాలకు ఒకేసారి బ్యాలెన్స్ చేస్తూ దర్శకత్వం చేయడం ప్రారంభించారు. అదే సమయంలో మెగా అభిమానులు గేమఛేంజర్ చిత్రం ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. అయితే తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్‌పై దాదాపుగా ఓ క్లారిటీ వచ్చినట్లు తెలుస్తోంది. ఈ సినిమాను మార్చి మూడు లేదా నాలుగో వారంలో విడుదల చేసే అవకాశముందని సినీ వర్గాల ఇన్ సైడ్ టాక్. అంతా అనుకున్నట్టు జరిగితే ఈ సమయంలోనే చిత్రాన్ని ఎలాగైనా రిలీజ్ చేయాలని సన్నాహాలు చేస్తున్నారట. ఇకపోతే వచ్చే సంక్రాంతికి కమల్‌హాసన్ భారతీయుడు 2 దాదాపుగా కన్ఫామ్ అయిపోయిందని తెలిసింది. అంటే రెండు నెలల గ్యాప్‌లో శంకర్ తన రెండు భారీ చిత్రాలను రిలీజ్ చేయనున్నారన్న మాట. ఈ రెండు సినిమాల్లో ఏ ఒక్క చిత్రం హిట్ అయినా శంకర్ రేంజ్ మళ్లీ భారీగా పెరిగిపోతుంది. ఆయన గట్టి కమ్ బ్యాక్ ఇచ్చినట్టవుతుంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..


## 'గుంటూరు కారం'

## నుండి ఇంట్రెస్టింగ్ మ్యూజికల్ బజ్





టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ ఫ్యామిలీ యాక్షన్ మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్ మూవీ గుంటూరు కారం. ఈమూవీలో శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్స్ గా నటిస్తుండగా హారికా హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై సూర్యదేవర రాధాకృష్ణ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇటీవల గుంటూరు కారం నుండి రిలీజ్ అయిన మాస్ స్ట్రైక్ గ్లింప్స్ అందరినీ ఆకట్టుకోగా అతి త్వరలో ఆగష్టు 9న సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీ నుండి ఫస్ట్ సాంగ్ ని రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు టాక్. అయితే మరొక ఇంట్రెస్టింగ్ విషయం ఏమిటంటే, ఈ మూవీకి ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. కాగా ఈ మూవీలో మొత్తంగా ఐదు సాంగ్స్ తో పాటు రెండు లేదా మూడు బిట్ సాంగ్స్ ఉంటాయట. మరోవైపు సాంగ్స్ తో పాటు బీజీఎమ్ వర్క్ విషయంలో కూడా థమన్ ఎంతో కేర్ తీసుకుంటున్నట్లు చెప్తున్నారు. మొత్తంగా అయితే ఇది సూపర్ స్టార్ ఫ్యాన్స్ కి మంచి ఇంట్రెస్టింగ్ న్యూస్ అనే చెప్పాలి. కాగా గుంటూరు కారం మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి 2024 జనవరి 12న గ్రాండ్ గా విడుదల చేయనున్నారు.

## "జైలర్" మెయిన్ పిల్లర్స్ కి కంబ్యాక్ ఇస్తుందా..?





ప్రస్తుతం కోలీవుడ్ సినిమా దగ్గర అదిరే హైప్ ని సెట్ చేసుకున్న మాసివ్ చిత్రం "జైలర్". మరి కోలీవుడ్ తలైవర్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ చిత్రం నుంచి నిన్న వచ్చిన ట్రైలర్ కట్ తో అయ్యితే అంతా ఒక్కసారిగా మారింది. అప్పటివరకు చాలా మందిలో కొద్దిగా ఎక్కడో డౌట్ ఉన్నప్పటికీ నెల్సన్ దానిని బ్రేక్ చేసి ఓ క్రేజీ ప్రాజెక్ట్ ని డెలివర్ చేస్తున్నట్టుగా ఈ ట్రైలర్ తో అయితే కన్ఫర్మ్ అయ్యింది.మరి ఈ చిత్రం హిట్ అనేది ఇప్పుడు ఈ సినిమా హీరో సహా నెల్సన్ కి కూడా చాలా కీలకం అని చెప్పాలి. లాస్ట్ టైం ఇద్దరు నుంచి వచ్చిన చిత్రాలు "పెద్దన్న" తమిళ్ లో అన్నాత్తే అలాగే నెల్సన్ చిత్రం "బీస్ట్" లు అనుకున్న రేంజ్ సక్సెస్ సాధించలేదు. దీనితో ఈ మెయిన్ పిల్లర్స్ ఇద్దరికీ కంబ్యాక్ అవసరంగా మారింది.ఇక ట్రైలర్ చూసాక అయితే నెల్సన్ పై చాలా మందిలో నమ్మకం ఏర్పడింది. దీనితో డెఫినెట్ గా సాలిడ్ హిట్ పడే ఛాన్స్ గట్టిగా ఉందని ట్రైలర్ చూసిన తెలుగు ఆడియెన్స్ రజిని ఫ్యాన్స్ కూడా అనుకుంటున్నారు. మరి ఇది ఎంతవరకు నిజమో ఈ ఆగస్ట్ 10వరకు ఆగితే తెలిసిపోతుంది.

## రామ్ చరణ్ అప్పుడే యంగ్ సెన్సేషన్



మణిశర్మ తనయుడు యువ సంగీత దర్శకుడు మహతి సాగర్ కెరీర్ ని మెగాస్టార్ చిరంజీవి కొత్త టర్నింగ్ తిప్పబోతున్న సంగతి తెలిసిందే. చిరంజీవి కథానాయకుడిగా నటిస్తోన్న 'భోళా శంకర్' సినిమాకి సంగీతం అందించే బాధ్యలు సాగర్ కి అప్పగించడంతో! అతని పేరిప్పుడు మార్మోగిపోతుంది. ఎంతో మంది సీనియర్ సంగీత దర్శకులు..లైమ్ లైట్ లో ఉన్న వారిని సైతం పక్కనబెట్టి మరీ ఈ అవకాశం కల్పించారు. మణిశర్మతో చిరుకున్న బాండింగ్ కావొచ్చు. మహతి సాగర్ పై ఉన్న నమ్మకం కావొచ్చు.కారణం ఏదైనా సాగర్ కెరీర్ కిది అతిపెద్ద అవకాశం. ఇంతవరకూ చిన్న సినిమాలకు మాత్రమే పనిచేసిన మహతికి మెగాస్టార్ తోనే పనిచేసే అరుదైన అవకాశం వచ్చింది. ఇక ఈ సినిమా రిలీజ్ అయి హిట్ అయితే మహతి సాగర్ కెరీర్ మొత్తం మారిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. స్టార్ హీరోల చిత్రాలకు పనిచేసే అవకాశం సులభం అవుతుంది. వెనుక మణిశర్మ కూడా ఉన్నారు కాబట్టి ఆయన సూచనలు.. సలహాలతో మహతి సాగర్ గట్టెక్కిపోవడానికి ఈజీగా ఉంటుంది. చిరు సినిమా కోసం తండ్రి రిఫరెన్స్ లు తీసుకున్నట్లు ఆయన ఓపెన్ గానే చెప్పారు. ఇలా మరో మూడు-నాలుగు సినిమాలకు పనిచేస్తే మహతి సాగర్ రాటు దేలిపోతాడు. కానీ యువ సంచలనం ఆదిలోనే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పై కర్చీప్ వేసే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తుంది. చరణ్ సినిమాకి సంగీతం అందించాలని ఉందన్న మనసులో కోర్కెను బయట పెట్టాడు. 'మా నాన్న గారు సంగీతాన్ని అందించిన సినిమాల్లో నాకు ఇంద్ర ఇష్టం. ఆ సినిమాల రాధే గోవిందా పాట చాలా ఇష్టం. ఆ పాటలో చిరంజీవి ఎక్స్ ప్రెషన్స్ - స్టెప్స్ బాగుంటాయి. చరణ్ కూడా ఆ స్టెప్స్ ను బాగా వేయగలరు. ఒకవేళ చరణ్ తో సినిమా చేసే ఛాన్స్ వస్తే ఆ పాట రీమేక్స్ తప్పకుండా చేస్తాను' అని అన్నారు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.